


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 14-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 31 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రవాణా నౌక మునక ...
## 11 మంది భారతీయ సిబ్బంది గల్లంతు...



టోక్యో : ఫిలిప్పైన్స్‌లో టైఫూన్ కల్లోలం సృష్టిస్తోంది. పసిఫిక్ సముద్రంలో శుక్రవారం కార్గో షిప్ మునిగిపోయింది. దీంతో దీనిలోని 11 మంది భారతీయ సిబ్బంది అదృశ్యమయ్యారు. జపాన్ కోస్ట్‌గార్డ్ తెలిపిన వివరాల ప్రకారం ఎమరాల్డ్ స్టార్ నౌక 26 మంది భారతీయ సిబ్బందితో వెళ్తోంది. శుక్రవారం ఫిలిప్పైన్స్ ఉత్తర దిశ నుంచి తూర్పువైపు ప్రయాణిస్తూ 280 కిలోమీటర్ల దూరంలో ఉన్నపుడు అపాయంలో ఉన్నట్లు జపాన్ కోస్ట్‌గార్డ్‌కు సంకేతాలు తరువాయి 2లో

## సీబీఐ కోర్టుకు హాజరైన జగన్



హైదరాబాద్: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో ప్రతి శుక్రవారం సీబీఐ కోర్టుకు హాజరవుతున్నారు. కాగా... నవంబర్ 2వతేదీ నుంచి తాను తాను పాదయాత్ర చేపడుతున్న దృష్ట్యా వ్యక్తిగత హాజరు నుంచి 6 నెలలు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సీబీఐ కోర్టులో జగన్‌మోహన్‌రెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోంది.

ఇదిలా ఉండగా జగన్‌కు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వవద్దంటూ సీబీఐ న్యాయవాది కౌంటర్ దాఖలు చేశారు. ప్రస్తుతం దీనిపై విచారణలు జరుగుతున్నాయి.

### నిషేధానికి మతం రంగు పులమడం

# అత్యంత బాధాకరం



ఢిల్లీ: బాణసంచా నిషేధానికి మతం రంగు పులమడం బాధాకరంగా ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కాలుష్యాన్ని నివారించేందుకు ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో బాణసంచా వినియోగంపై నిషేధం విధిస్తూ సుప్రీంకోర్టు సోమవారం తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. దీనిపై సామాజిక మాధ్యమాల్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొందరు కావాలనే హిందువుల పండగలను లక్ష్యంగా చేసుకొని ఈ నిషేధం విధించినట్లు వ్యాఖ్యలు చేశారు. దీనిపై న్యాయస్థానం విచారం వ్యక్తం చేసింది. నిషేధం విధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకునే యోచన లేదని స్పష్టం చేసింది. దీపావళి ముగిసిన తర్వాత కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని తదుపరి ఆదేశాలు ఇస్తామని న్యాయస్థానం వెల్లడించింది. అప్పటి వరకూ నిషేధం కొనసాగుతోందని పేర్కొంది.

ఢిల్లీలో గతేడాది బాణసంచాపై విధించిన నిషేధాన్ని పునరుద్ధరిస్తూ సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిన విషయం తెలిసిందే. నవంబర్ 1 వరకు ఈ నిషేధం కొనసాగుతుందని న్యాయస్థానం వెల్లడించింది. కోర్టు తీర్పుతో ఢిల్లీలో బాణసంచా విక్రయాలను నిలిపివేశారు. పండగలు, ప్రత్యేక సందర్భాల్లో పెద్దమొత్తంలో బాణసంచా ఉపయోగిస్తుండటంతో తీవ్ర వాయు, శబ్దకాలుష్యం ఏర్పడుతోందని, దీని వల్ల ప్రజలు తీవ్ర తరువాయి 2లో

## ఎన్నికల సమరానికి సిద్ధంకండి

- సమన్వయంగా పనిచేస్తే విజయం మనదే
- ప్రజా సమస్యలపైనే దృష్టిపెట్టండి
- వైకాపాను ఇంటింటికీ తీసుకువెళ్లండి
- ఉత్తర సమన్వయకర్త చంద్రమౌళికి అధినేత జగన్ సూచన



విశాఖ సిటీః రాబోవు గ్రేటర్ మరియు సార్వత్రిక ఎన్నికల సమరానికి ప్రతీ ఒక్క వైకాపా కార్యకర్త, నాయకులు సిద్ధం కావాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త సనపల చంద్రమౌళికి వైకాపా అధినేత జగన్‌మోహన్ రెడ్డి సూచించారు. ఉత్తర నియోజకవర్గ సమస్యలు, పార్టీ అభివృద్ధి కొరకు తీసుకోవలసిన అంశాలపై అధినేత జగన్ మోహన్ రెడ్డిని లోటస్ పాండ్‌లో విశాఖ ఉత్తర నియోజకవర్గ తరువాయి 2లో

## నిర్దేశించిన వ్యవధిలో లక్ష్యాలను పూర్తి చేయాలి


### రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



విశాఖపట్నంః జిల్లాలో భూ సంబంధిత అంశాలను నిర్దేశించిన వ్యవధిలో లక్ష్యాలను పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భూబదిలీలు, భూసేకరణ, ఇనాం భూములు, భూ ఆక్రమణలు, భూ దాన, దేవాదాయ భూములు, పలు ప్రాజెక్టులకు కేటాయించిన భూములు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి భూములకు సంబంధించిన అంశాలపై ఏపి ఐఐసి, ఎస్ఇజెడ్, ఉడా, జివిఎంసి, పర్యాటక, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సంబంధిత విషయాలపై పారదర్శకంగా వ్యవహరించాలని, సంబంధిత శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులతో సంప్రదించి స్థానిక ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పరిశ్రమలకు కేటాయించిన భూములకు సంబంధించి ఎపిఐఐసి, ఎస్ఇజెడ్ అధికారులు తరువాయి 2లో

## రాజకీయాల్లో గెలవడం ముఖ్యం కాదు

### రజనీ వ్యాఖ్యలపై కమల్ స్పందన



చెన్నై: రాజకీయాల్లో గెలవడం ఒక్కటే ముఖ్యం కాదని అంటున్నారు ప్రముఖ నటుడు కమల్ హాసన్. కమల్ నవంబర్ నెలలో కొత్త పార్టీని పెట్టే యోచనలో ఉన్నారు. దీనిపై ఇటీవల సూపర్‌స్టార్ రజనీకాంత్ స్పందిస్తూ.. గతంలో ప్రముఖ నటుడు శివాజీ గణేశన్ పార్టీ పెట్టి సొంత నియోజక వర్గంలోనే ఓడిపోయారు. డబ్బు, హోదాతో రాజకీయాల్లో గెలవలేం. అంతకంటే ఎక్కువే ఉండాలి. దీని గురించి కమల్‌హాసన్‌కి బాగా తెలుసు. అన్నారు.

రజనీ వ్యాఖ్యలపై కమల్ హాసన్ ఓ మ్యాగజీన్‌లో రాసిన ఆర్టికల్ ద్వారాస్పందించారు. రాజకీయాల్లో గెలవడం ఒక్కటే ముఖ్యం కాదని అన్నారు. రజనీ వ్యాఖ్యలపై సమాధానం చెప్పడానికి ఆయనకే నేరుగా ఫోన్ చేయొచ్చుగా అని ప్రజలు నన్ను అడగొచ్చు. మా స్నేహానికి అలాంటి క్లారిటీలు ఇచ్చుకోవాల్సిన అవసరం లేదు. మా స్నేహం అంతకంటే ఎక్కువ. ఇది చాలా మందికి అర్థం కాదు. రాజకీయాల్లో అసలైన గెలుపుఅంటే ఏంటి? ఓ కొత్త పార్టీ పెట్టి అభ్యర్థులను ఎంపిక చేసుకుని మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి అయిపోవడమా?

అదే గెలుపైతే ప్రజల నమ్మకాన్ని పోగొట్టకుండా వారికి మంచి చేయడం కూడా గెలుపే. కొన్నేళ్ల క్రితం పార్టీ పెట్టి గెలిచినవారు కూడా ప్రజలకు ఆరోగ్యం, విద్య పరంగా ఎలాంటి అభివృద్ధి చేయలేదు.

రాజకీయ చరిత్రలో మనం గుర్తుపెట్టుకోవాల్సింది కేవలం అంబేద్కర్‌ని మాత్రమే. అనిపేర్కొన్నారు కమల్.ఖ

## కంచ ఐలయ్య పుస్తకంపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ: కంచ ఐలయ్య రాసిన కోమట్లు సామాజిక స్మగ్లర్లు పుస్తకాన్ని నిషేధించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టేసింది. కంచె ఐలయ్య పుస్తకం ఓ వర్గాన్ని కించపరిచేలా ఉందని వీరాంజనేయులు అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాడు.

పుస్తకాన్ని నిషేధించడమంటే భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకున్నట్టేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రచయితకు చట్టపరిధిలో భావాలను వ్యక్తపరిచే అవకాశముందని, గతంలోనూ పుస్తకాల శీర్షికలపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని సుప్రీంకోర్టు గుర్తు చేసింది.





### టేకిట్ ఈజీ



ఇటువంటివెన్ని చేసినా... మనం కాదు... మృగాళ్ళే నిర్భయంగా ఉన్నారు !!

## నాణ్యమైన ఇళ్లను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- టౌన్‌షిప్‌లుగా రూపొందిస్తాం, మెరుగైన జీవనోపాధి కల్పిస్తాం
- 2018 డిశంబరు నాటికి పట్టణాల్లో 5.50 లక్షల ఇళ్లు నిర్మిస్తాం
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వల్లవన్
- శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అధికారులతో సమీక్ష



విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో ఇళ్లులేని నిరుపేద, అల్పాదాయ వర్గాల వారికి అన్ని వసతులతో కూడిన నాణ్యమైన ఇళ్లను అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్.కరికాల వల్లవన్ చెప్పారు. కొత్తగా పట్టణాల్లో నిర్మించే ఇళ్లన్నింటినీ ఒకేచోట ఇళ్లు నిర్మించి, వాటిని టౌన్‌షిప్‌లుగా రూపొందించి అక్కడ నివాసానికి అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఆయా టౌన్‌షిప్‌లలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తుందన్నారు. వచ్చే ఏడాది కాలంలో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో 5.50 లక్షల ఇళ్లను నిర్మించనున్నట్టు తెలిపారు. ఇందులో ఇళ్ల మంజూరు అయిన వారు వారి సొంత స్థలాల్లో 1.50 ఇళ్లను నిర్మించుకొనేలా చర్యలు చేపడుతున్నామని, మరో 4 లక్షల ఇళ్లు కేంద్ర ప్రభుత్వ పథకం హౌసింగ్ ఫర్ ఆల్ కింద గ్రూప్ హౌసింగ్ విధానంలో నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ ఇళ్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1.50 లక్షల వంతున సబ్సిడీగా అందిస్తున్నాయని, ఇళ్ల మంజూరైన వారు తమ వాటాగా రూ.1.00 లక్ష వరకు సమకూర్చాల్సి వుంటుందన్నారు. శ్రీకాకుళం, తరువాయి 2లో

# సింహాద్రినాధుని దర్శించుకున్న
## రాష్ట్ర యుఎ, యుడి ప్రిన్సిపల్ సెక్రటరీ



సింహాచలం : సింహాద్రిపై కొలువై ఉన్న వరహాలక్ష్మీనృసింహ స్వామివారిని రాష్ట్ర మున్సిపాలిటీలు, అర్బన్ డెవలెప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ కరికల్ వలవెన్ ఐఏఎస్ , ఉడా విసి పి బసంత్ కుమార్ ఐఏఎస్ తదితరులు దర్శించుకున్నారు. తొలుత వీరికి ఇంచార్జ్ ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఆర్వివి ఎస్ ప్రసాద్ పూలమాలవేసి ఘనస్వాగతం పలికారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ముందుగా ఆయన కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. తరువాత వేదనదాల నడుమ బేడా చుట్టూ ప్రదక్షణ చేసి స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. తరువాత సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శన అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ విలేఖరులతో మాట్లాడుతూ ఓ స్వామిజీ మాకు భైరవస్వామి వారిని దర్శించుకోమనగా అక్కడకువెళ్ళి వచ్చామని అన్నారు. అక్కడ అంటా బాగుందన్నారు. అదేవిధంగా ప్రతి అమావాస్యకు భైరవస్వామిని దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నట్లు ఇటీవల వార్తల్లో చూశామని అన్నారు. భక్తులకు అనువుగా ఉండేందుకు భైరవస్వామి వారి గుడి వరకు మార్గం కోసం అటవీశాఖలో చర్చలు జరిపి రోడ్డు నిర్మించేందుకు మాప్రయత్నం మేము చేస్తాము అదేవిధంగా మీరు కూడా పత్రికల్లో భైరవస్వామివారి గూర్చి మరింత ప్రచారం చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు.

పాతగోశాల వద్ద లేఔట్ కోసం వివరాలు అడిగితె మేము ఇంకా ఆ స్థలం చూడలేదని అక్కడ ఇంకాఎన్ని ప్లాట్లుఖాళీగా ఉన్నాయని పూర్తిగా తెలుసుకుని మీకు చెబుతాం అన్నారు.

# బ్యాట్‌తో భార్యను చంపేశాడు
## పెందుర్తిలో దారుణం

విశాఖపట్నం : విశాఖలోని పెందుర్తిలో శుక్రవారం ఓ వివాహిత దారుణహత్యకు గురైంది. కుటుంబ కలహాల నేపధ్యంలో భార్యను భర్తే కిరాతకంగా చంపేశాడు. పాత పెందుర్తిలో కుటుంబకలహాలతో భర్త మహాలక్ష్మి భార్య రాజ్యలక్ష్మి (38)ని తలపై క్రికెట్ బ్యాట్‌తో కొట్టడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెందుర్తి సిఐ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం పెందుర్తి రామాలయం వీధిలో మహిళ హత్య చేయబడ్డాదన్న వార్తతో అక్కడికి చేరుకుని పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టి హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఈ ఘతుకానికి వడిగట్టాడని చెబుతున్నారు. గత కొద్ది రోజులుగా కుటుంబంలో తగదాలు నడుస్తున్నాయని ఈ నేపధ్యంలో భర్త విచక్షణారహితంగా చంపేశాడు. నిందితుడుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పరిపూర్ణానంద స్వామిని అరెస్టు చేయాలి

విశాఖపట్నం: క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన పరిపూర్ణానందస్వామిని వెంటనే అరెస్టు చేయాలని క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశాయి. జగదాంబ జంక్షన్‌లో శుక్రవారం సెయింట్ ఆంథోనీ చర్చిలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ అనుచిత వాఖ్యలు నిరసిస్తూ ఈనెల 17న జివియంపి గాంధీ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క క్రైస్తవ సోదరులు పాల్గొనాలని కోరారు. ఒక టీవీ ఛానల్‌లో పరిపూర్ణానందస్వామి క్రైస్తవులపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. మదర్‌థెరిస్సాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఇలాంటి అసత్య ప్రకటనలు ఆయనకు తగదని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నామని చెప్పారు. ఈ ర్యాలీలో పెద్దసంఖ్యలో క్రైస్తవులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎం.ఎ.పాల్, బాలశౌరి, రాజకుమార్, విన్సెంట్ జకరియా, జాన్ ప్రకాష్, సురేష్‌బాబు, దజేటిర్ ఎల్ భత్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ ధర్నా



భీమునిపట్నం : భీమిలి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం 11 గంటల నుండి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ ధర్నా నిర్వహించారు. సిఐటియు కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2017-18 బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు రూ. 50 వేల కోట్లు అవసరంకాగా కేంద్రం 20775 కోట్లు, రాష్ట్రం 1770 కోట్లు మాత్రమే కేటాయించాయని అన్నారు. విశాఖజిల్లా కార్యదర్శి కె. వెంకటలక్ష్మి మాట్లాడుతూ వేతన పెంపుదల, సామాజిక భద్రత, సెంటర్స్ మెరుగు చేయడానికి అదనపు కేటాయింపులు లేవని గత సంవత్సరం బడ్జెట్ సరిపోక అప్పులు చేశామన్నారు. అంగన్వాడీలకు నవంబర్ నుండి వేతనాలు లేవని, మే నెలలో రిటైర్ అయిన వారికి గ్రాట్యూటీ ఇవ్వలేదని, బెదరించి పనులు చేయిస్తున్నారన్నారు. కనీస వేతనం రూ. 18000 పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యదర్శులు వివి లక్ష్మీపార్వతి, కె. రామలక్ష్మి సిఐటియె నాయకులు రవ్వ నర్సింగరావు, ఎస్. అప్పలనాయుడు, సూరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22వ తేదీన ప్రత్తిపాడులో
# ఉచిత మెగా వైద్య శిబిరము

ప్రత్తిపాడు : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడులో డిసిసి చైర్మెన్ వరుపుల.రాజా ఇంటి ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు వరుపుల.రాజా తెలియజేసారు. ఇందులో భాగంగా శుక్రవారం స్ధానిక ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న గ్రామీణ వైద్యులతో వరుపుల.రాజా సమావేశమై ఈ మెగా వైద్య శిబిరములో గ్రామీణ వైద్యులు అందరూ తప్పకుండా పాల్గొని సేవలు అందించాలని కోరారు.ఈ మెగా వైద్య శిబారానికి ప్రముఖ వైద్య నిపుణులు సుమారు 250 మంది హజరవుతారని చెప్పారు.ఈ మెగా వైద్య శిబిరములో సుమారు 20,000 మంది ఈ వైద్యసేవలను వినియోగించుకొంటారని అంచ నా వీరందరికి ఎటువంటి అసౌకర్యం కలగకుం డా ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు చెస్తున్నారు. అదేవిధంగా అల్పాహారం బోజనము సౌకర్యం కుడా కల్పిస్తున్నామని వరుపుల.రాజా తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో పియంపి అసోసి యేషన్ అధ్యక్షుడు చిట్టికొండ,రామకృష్ణ మరియు బియంపి అసోసియేషన్ స్టేట్ ఉపా ధ్యక్షుడు పదిలం. బెన్నబాబు,ఏలేశ్వరం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శిలు ఆర్.శ్యామ్ కుమార్, నర్శింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆరో రోజు సూర్యప్రభ వాహనంపై శ్రీవారు



రావులపాలెం : ఆత్రేయపురం మండలం, వాడపల్లిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం సూర్యప్రభ వాహనంపై స్వామి వారు ఆలయ మాఢవీధులలో ఊరేగారు. ఉదయం విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అష్టకలశారాధన ప్రధాన హొమములు, నీరాజన మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదగోష్ఠి కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శోభా యాత్రగా గోదావరి నది జల సంగ్రహణ చేసి స్వామి వార్కి నదీ జలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలచే సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహించారు.

ఈ కార్యక్రమా లన్ని వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీమాన్ ఖండవల్లి రాజేశ్వర వర ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు అర్చక బృందం రంగరంగ వైభవంగా సూర్యప్రభ వాహన సేవ నిర్వహించారు.

ఆలయచైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజులు భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా పర్యవేక్షించారు. కోలాటాలు, కేరళ వాయిద్యాలు, బ్యాండు మేళాలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఖాతాదారుడూ ఇన్సూరెన్సు కలిగి ఉండాలి

రావులపాలెం : రావులపాలెం కార్పోరేషన్ బ్యాంక్ శాఖనందు ఖాతాదారు తోట రత్నకుమారి ఇటీవల మరణించిన కారణముగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం క్రింద 2 లక్షల చెక్కును ఆమె భర్త తోట సత్యనారాయణకు మేనేజరు కె.వి. రమణ శుక్రవారం అందించారు. ఈ సందర్భముగా మేనేజరు మాట్లాడుతూ ఖాతాదారు తన అకౌంటుకు ఆధార్, పాన్‌కార్డులు అనుసందానం చేసుకోవాలని, ఖాతాదారులు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకంలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



సింథియా: బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తెదేపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. జీవీయంసీ 46వ వార్డులో ఇంటింటికి తెదేపా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గణబాబు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చినహామీలన్నీ నెరవేర్చుతామని అన్నారు. నియోజకవర్గంలో ప్రతీ వార్డును అభివృద్ది చేస్తామని, ఇప్పటికే అనేక అభివృద్ది పనులు నిర్వహించామని అన్నారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, వాటి అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ది విషయంలో ఎటువంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ కార్పోరేటర్ సీరం పైడిరాజు, తెదేపా నాయకులు కోరాడ శ్రీనివాసరావు, బర్రి సూర్యప్రకాష్‌రావు, కొత్తపల్లి ప్రభావతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రెయిన్లు లేక 30 ఏళ్లుగా ఇబ్బందుల్లో పజలు



ఆలమూరు : మండల కేంద్రం, ఆలమూరు సిద్ధార్థ హైస్కూల్‌కు ఎదురుగా వున్న కాలనీ చివరి వీధిలో 30ఏళ్లుగా రోడ్లు, డ్రెయిన్లు నిర్మించకపోవడంతో పిల్లలు, పెద్దలు, మహిళలు నానా అవస్థలు పడుతున్నారు. దీనిపై ఈ వీధిలోని నివాసులు ఎన్నో పర్యాయాలు పంచాయితీ పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటికి 5గురు సర్పంచ్‌లు మారినా నేటివరకు నిర్మాణాలు చేవట్టకపోవడంతో వర్షాలు సమయంలో అనేక ఇక్కట్లుకు గురవుతున్నామని సుందర బూరయ్య, సుందర సుబ్బారావు, అద్దరి వీర్రాజు, బొబ్బా కృష్ణమూర్తి, తాతపూడి శ్రీనివాసశాస్త్రిలు శుక్రవారం విశాలాంధ్రవద్ద ఆవేదన వ్యక్తం చేసారు. దీనిపై కార్యదర్శి ఎస్.వీర్రాజును వివరణ అడుగగా 14వ ఆర్థికసంఘం నిధులతో సిసి రోడ్డు నిర్మాణానాకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## రవాణా నౌక మునక ... 11 మంది భారతీయ సిబ్బంది గల్లంతు...

పంపించింది. ఇదే ప్రాంతంలో ప్రయాణిస్తున్న మూడు నౌకలు ప్రమాదంలో ఉన్న ఎమరాల్డ్ స్టార్ నుంచి 15 మందిని కాపాడగలిగాయి. కానీ 11 మంది గల్లంతయ్యారు. 33.205 టన్నుల ఎమరాల్డ్ స్టార్ మునిగిపోయింది. ఈ నౌక హాంగ్‌కాంగ్‌లో రిజిస్టర్ అయింది. రెండు గస్తీ పడవలను, మూడు విమానాలను రంగంలోకి దించినప్పటికీ వీరిని కాపాడేందుకు అవకాశం చిక్కడం లేదు. టైఫూన్ ప్రభావం తీవ్రంగా ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

## నిషేధానికి మతం రంగు పులమడం

ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ గతేడాది నవంబర్‌లో దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో బాణసంచాపై నిషేధం విధించారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో ఈ ఏడాది సెప్టెంబర్‌లో నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది.

తాజాగా ఈ నిషేధాన్ని తిరిగి కొనసాగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అటు కేంద్ర కాలుష్య నియంత్రణ సంస్థ కూడా పిటిషనర్లకు మద్దతు తెలిపింది. దీంతో సుప్రీంకోర్టు గతంలో చేసిన నిషేధాన్ని పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించింది

## నాణ్యమైన ఇళ్లను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

విజయనగరం జిల్లాలోని మునిసిపాలిటీల పరిధిలో చేపడుతున్న పట్టణ గృహనిర్మాణ కార్యక్రమాలపై ఆయన శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రెండు జిల్లాల జాయింట్ కలెక్టర్‌లు, మునిసిపల్, రెవిన్యూ, గృహనిర్మాణ సంస్థ, టిడ్కో (టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యాధునిక వసతులు కల్పిస్తూ ఒక కుటుంబం సౌకర్యవంతంగా నివసించేలా ఇళ్లనిర్మాణం చేపడుతున్నందున ఇళ్లులేని వారంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని సొంత ఇంటిని సమకూర్చుకోవాలన్నారు. లబ్దిదారులు తమ సొంత స్థలంలో నిర్మించుకొనే ఇళ్లకోసం ఏ ఒక్కరికీ డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు ప్రతి వారం ఇళ్ల నిర్మాణం ఏ స్థాయిలో వున్నదీ, నాణ్యత ఏవిధంగా వున్నదీ వీడియోల సహాయంతో పరిశీలించి సమీక్షించి, మెరుగైన రీతిలో నిర్మించేందుకు సూచనలు చేస్తున్నారని, యీ కారణంగా నాణ్యతలో లోపాలుండే అవకాశం లేదన్నారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే రాయితీ మొత్తాన్ని మినహాయించి మిగిలిన మొత్తం రుణంగా సమకూర్చేందుకు ఇళ్ల యజమానులు, బ్యాంకు, టిడ్కో మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవాలని చెప్పారు. లబ్దిదారుల గుర్తింపు, వారికి ఇళ్లనిర్మాణానికి అవసరమైన రుణం బ్యాంకుల ద్వారా మంజూరు, ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన స్థలం గుర్తింపు తదితర అంశాల్లో మునిసిపాలిటీ అధికారులు చర్యలు చేపట్టాలని, ఇళ్ల నిర్మాణం టిడ్కో ఆధ్వర్యంలో చేపడతామన్నారు. రాష్ట్రంలోని పట్టణాల్లో 14 లక్షల ఇళ్లకు డిమాండు వుంటుందని అంచనా వేశామని, ప్రజా సాధికార సర్వే ద్వారా 13.4 లక్షల ఇళ్లు నిర్మించాల్సి వుందని గుర్తించామన్నారు. అయితే 9.7 లక్షల కుటుంబాల సమాచారాన్ని మాత్రమే అప్‌లోడ్ చేశామన్నారు. బ్యాంకులతో ఒప్పందం చేసుకున్న నాటి నుండి 12 నెలల వ్యవధిలో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు.

విజయనగరం జిల్లాలోని ఐదు మునిసిపాలిటీల పరిధిలో 35,676 ఇళ్లకు డిమాండు వుంటుందని అంచనా వేశామని, ఇందులో 19,030 ఇళ్లు ఇప్పటికే మంజూరు చేశామన్నారు. లబ్దిదారులు తమ స్థలంలో నిర్మించుకొనే విధానంలో 6,641, గ్రూప్‌హౌసింగ్ విధానంలో నిర్మించేందుకు 12,389 మంజూరు చేశామన్నారు. మరో 11 వేల ఇళ్లను ఇంకా మంజూరు చేయాల్సి వుందన్నారు. సాలూరులో గతంలో అర్ధంతరంగా నిలిచిన ఇందిరమ్మ ఇళ్లపై ఒక నివేదికను తనకు పంపితే దీనిపై తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 27,548 ఇళ్లు అవసరం కాగా 15,165 ఇప్పటికే మంజూరుచేశామని, 6,949 ఇళ్లను గ్రూప్‌హౌసింగ్ విధానంలో, 8,216 లబ్దిదారులే నిర్మించుకొనే విధానంలో మంజూరైనట్లు తెలిపారు. ఇంకో 12 వేల ఇళ్లు తదుపరి దశల్లో మంజూరు చేస్తామన్నారు. విజయనగరం పట్టణంలో సారిపల్లి, సోనియానగర్‌లో గ్రూప్‌హౌసింగ్ ఇళ్ల నిర్మాణంకోసం ఎంపిక చేయడం జరిగిందని, అయితే సోనియానగర్ పట్టణానికి దూరంగా వున్నందున లబ్దిదారులు అక్కడ ఆసక్తి చూపడం లేదని ఇన్‌చార్జి కమిషనర్ అనిత వివరించారు. పార్వతీపురంలో లబ్దిదారులే నిర్మించుకొనే విధానంలో 836 మంజూరుకాగా, 651 ఇళ్ల నిర్మాణం ప్రారంభించినట్లు కమిషనర్ తెలిపారు. గ్రూప్‌హౌసింగు విధానంలో 1504 ఇళ్లు మంజూరైనట్లు వివరించారు. గ్రూప్‌హౌసింగు విధానంలో 1504 ఇళ్లు మంజూరైనట్లు వివరించారు. నెల్లిమర్లలో లబ్దిదారులు నిర్మించుకొనేలా 325 ఇళ్లను మంజూరు చేయగా 260 ఇళ్లనిర్మాణం పూర్తయినట్లు కమిషనర్ తెలిపారు. గ్రూప్ హౌసింగ్ విధానంలో నిర్మించేందుకు 2552 మంజూరయ్యాయన్నారు. బొబ్బిలిలో లబ్దిదారులే నిర్మించుకొనే విధానంలో 388 మంజూరయ్యాయని, వీటిలో 231 ఇళ్లనిర్మాణం ప్రారంభమైనట్లు కమిషనర్ తెలిపారు. వీటిలో ఇటీవల 123 ఇళ్లలో గృహప్రవేశాలు కూడా చేయించామన్నారు. గ్రూప్ హౌసింగు విధానంలో 2481 ఇళ్లు మంజూరైనట్టు వివరించారు. సాలూరులో 588 ఇళ్లను లబ్దిదారులే నిర్మించుకొనేలా మంజూరు చేసినట్లు తెలిపారు. 1441 ఇళ్లను గ్రూప్ హౌసింగ్ విధానంలో మంజూరైనట్లు కమిషనర్ పేర్కొన్నారు.

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలోని పాత్రునివలసలో 25.82 ఎకరాల విస్తీర్ణంలో 1280 కుటుంబాలకు ఇళ్లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అక్కడి కమిషనర్ పి.ఏ.శోభ చెప్పారు. రెండోవిడత 39 ఎకరాల్లో నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఇచ్చాపురం, పలాస, రాజాం, పాలకొండల్లో ఇళ్ల నిర్మాణంపై అక్కడి కమిషనర్‌లు వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్, టిడ్కో ఎం.డి. దేవన్, శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్-2 పి.రజనీకాంతరావు, టిడ్కో జి.ఎం. కుమార్, హౌసింగ్ పి.డి. రమణమూర్తి, ఇన్‌చార్జి ఆర్‌డిఓ ఆర్.శ్రీలత తదితరులు, పలువురు పట్టణ ప్రాంత తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ఎన్నికల సమరానికి సిద్ధంకండి

సమన్వయకర్త సనపల చంద్రమౌళి కలిసి వివరించారు. నియోజకవర్గ సమన్వయకర్తగా తనపై నమ్మకం ఉంచి ఉత్తర బాధ్యతలు అప్పగించినందుకు జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు చంద్రమౌళి తెలియజేశారు. పార్టీ అభివృదిధపై సుదీర్ఘంగా ఇరువురూ చర్చించుకున్నారు. నియోజకవర్గ సమన్వయకర్త ఇటు వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలతోనూ, అటు జిల్లా స్థాయి నాయకులతోను సమన్వయంగా ఉంటూ కలిసికట్టుగా పని చేసి పార్టీ విధి విధానాలను ప్రజలకు తెలియజేస్తే విజయం మనదేనని జగన్ సూచించారు. నియోజకవర్గ, వార్డు, బూత్ స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జగన్ సూచించారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు యొక్క విశిష్టతను, వైకాపా అధికారంలోకి వస్తే ప్రజలకు అందజేయనున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని జగన్ తెలియజెప్పారు. ఎన్నికలకు సమయం దగ్గిరపడుతున్నందున ప్రతీ రోజు నిర్విరామంగా పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడాలని జగన్ తెలిపారు. తనపై నమ్మకాన్ని ఉంచి నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పినందుకు కృతజ్ఞుడునని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ రాబోయే ఎన్నికలల్లోఉత్తర నియోజకవర్గాన్ని కైవసం చేసుకుంటారని చంద్రమౌళి జగన్‌కు హామీ ఇచ్చారు.

## నిర్దేశించిన వ్యవధిలో లక్ష్యాలను పూర్తి చేయాలి

తరచుగా గ్రామాలను సందర్శించి వారితో సావధానంగా మాట్లాడి వారికి చెల్లించాల్సిన పరిహారం గురించి వివరించి వారితో సావధానంగా మాట్లాడి వారికి చెల్లించాల్సిన పరిహారం గురించి వివరించి వారికి కొంత సమయాన్ని ఇచ్చి వారిని గ్రామాలనుండి తరలివెళ్లే విధంగా చూడాలన్నారు. పరిశ్రమల అభివృద్ధిలో బాగంగా ప్రభుత్వం కొంత స్థలాలను కేటాయించడం జరిగిందని, వాటి నిర్మాణాలకు సంబంధించిన భూసేకరణ చేసి నిర్ణయించిన సమయానికి పరిశ్రమలకు అందజేయాలన్నారు. భోగాపురం, భీమిలి, బీచ్ క్యారిడార్ రోడ్ విస్తరణకు సంబంధించి త్వరగా మార్కింగ్ చేసి పనులను వేగవంతం చేయాలన్నారు. పాయకరావుపేట బైపాస్ రోడ్డు పనులను, బ్రిడ్జి నిర్మాణాల పనులను వేగవంతం చేయాలన్నారు. ఉడా, జివిఎంసి పరిధిలో ఉన్న భూములకు రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఇనాం భూములకు, పోరంబోకు భూములకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి. సృజన, ఎ.డి. సర్వే మనిషా త్రిపాఠి, ట్రైనీ కలెక్టర్ మిషాసింగ్, ఆర్‌డిఓలు డిప్యూటీ కలెక్టర్లు, జివిఎంసి, ఉడా, ఎపిఐఐసి, టూరిజం అధికారులు, పట్టణ పరిధి ప్రాంత మండల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ క్రికెట్ అకాడమిని సందర్శించిన టెన్‌స్పోర్ట్స్ అధికార్లు

విశాఖపట్నం : విశాఖ బీచ్ రోడ్డులో ఉన్న వైజాగ్ క్రికెట్ అకాడమీని టెన్‌స్పోర్ట్స్ అధికార్లు శుక్రవారం సందర్శించారు. కొద్దిసేపు కోచింగ్ పొందుతున్న క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా టెన్‌స్పోర్ట్స్ ప్రతినిధి బి. సన్ని మాట్లాడుతూ ప్రతిరోజు సాదన చేయాలని అప్పుడే మంచి క్రీడాకారులుగా తయారవుతారన్నారు.

ఈ సందర్భంగా ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్ మాట్లాడుతూ ఈ ఆకాడమీలో రెండువందలకు పైగా క్రీడాకారులు వివిధ కేటగిరీల్లో కోచింగ్ పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టెన్‌స్పోర్ట్స్ ప్రతినిధులు కె. విరజ్, ప్రణవ్. ఏయూ వ్యాయమ విద్యా విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి, వైజాగ్ క్రికెట్ అకాడమి ప్రతినిధులు వై. శ్రీనివాసరావు, మేనేజర్ నాగరాజు, క్రికెట్ కోచ్‌లు కె. రాంబాబు, వి. నాని, పైడిరెడ్డి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న సర్వీసు ఓటర్ల తుది ప్రచురణ

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్



విశాఖపట్నం: సెప్టెంబరు 25 వరకూ అందిన సర్వీసు ఓటర్ల జాబితాను అక్టోబరు 4న ముసాయిదా ప్రచురణ గావించడం జరిగిందని, తప్పులను సవరించి ఈనెల 18న తుది ప్రచురణ గావించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ కలక్టర్లను సూచించారు. శుక్రవారం ఆయన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 4వతేదీ తర్వాత కూడా పెండింగు దరఖాస్తులు మిగిలాయని, వాటికి కారణాలను వివరిస్తూ సహాయ రిటర్నింగు అధికారుల నుండి వివరణ కోరాలని, జిల్లా ఎన్నికల అధికారులు తమ వివరణలను ఈనెల 16లోగా ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం క్రింద ఓటర్ల జాబితాను నవంబరు 1న ముసాయిదా ప్రకటన చేయాలని, నవంబరు 1 నుండి 25 వరకూ క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించాలని అన్నారు. నవంబరు 12,19 తేదీలలో బూత్‌స్థాయి ప్రత్యేక కేంపెయిన్ నిర్వహించాలని సూచించారు. డిసెంబర్ 12వతేదీ నాటికి అభ్యంతరాలను డిస్పోజ్ చేయాలని, డిసెంబర్ 25వతేదీ నాటికి డేటాబేస్, ఫోటోలు అప్‌డేట్ చేయాలని, జనవరి 5వతేదీన తుది ప్రకటనకు సిద్ధం చేయాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఫారం-6 క్రింద అందిన దరఖాస్తులు 24 పెండింగు వున్నాయని, వాటిని పరిశీలించి డిస్పోజ్ చేస్తామని, పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని వివరించారు. ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమాలను కూడా పూర్తి చేస్తున్నామన్నారు. ఓటర్ల జాబితాలో నిబంధనలననుసరించి తప్పులను సవరించడం, తొలగించడం చేస్తున్నామన్నారు. జనవరి 5వ తేదీన తుది ప్రచురణకు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టరు జి.సృజన, డిఆర్ఓ చంద్రశేఖరరెడ్డి, నియోజకవర్గాల రిటర్నింగు అధికారులు, ఎన్నికల డిటిలు హాజరైనారు.



# 15న ఇందిరాగాంధీ శత సంవత్సర వేడుకల సదస్సు

విశాఖపట్నం : అత్యంత ప్రఖ్యాతి గాంచిన భారతదేశ ప్రధానమంత్రిగా చిరస్మరణీయులైన ఇందిరాగాంధీ శత సంవత్సర వేడుకలను జాతి జరుపుకుంటున్న నేపధ్యంలో ఈనెల 15న విశాఖలో సదస్సును నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు డా.టి.సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఈ సెమినార్ హోటల్ దసపల్లాలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు జరగనుందని పేర్కొన్నారు. పేదల సాధికారతకు, దేశ ప్రగతికి ఇందిరాగాంధీ ధృడ నిశ్చయంతో చేసిన కృషిని ఈ సదస్సులో గుర్తు చేస్తారని, ఇందిరాగాంధీ నాయకత్వంలో శాస్త్ర, సాంకేతిక, ఇతర రంగాల్లో సాధించిన పురోగతిని, వివిధ కార్యక్రమాలను అనుభవజ్ఞులైన వక్తలు వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డా.టి.సుబ్బరామిరెడ్డి, ముఖ్య అతిధిగా మాజీ కేంద్రమంత్రి ఎం.పల్లంరాజు, పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి ద్రోణంంజు శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొనున్నారు. సదస్సులో డిఆర్‌డిఓ శాస్త్రవేత్త డా.వి.సిద్ధార్థ, ట్రాయ్ మాజీ సభ్యులు విజయలక్ష్మి గుప్త, సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ప్రసన్నకుమార్ వక్తలుగా పాల్గొంటారు.

# గొర్లివానిపాలెంలో ఇంటింటికీ తెలుగుదేశం

## ముఖ్య అతిథిగా హాజరైన బండారు



పరవాడ: పరవాడ మండలము గొర్లివానిపాలెం గ్రామంలో శుక్రవారము ఇంటింటికి తెలుగుదేశము కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి హాజరయ్యారు. అనంతరము ఇంటింటికి వెళ్ళి రాష్ట్రపభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు అందుతున్నయో లేవో అని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి మాసవరపు అప్పలనాయుడు, జడ్‌పిటిసి పైల జగన్నాధరావు, సర్పంచ్ గొర్లి కనకారావు, పైల సన్యాశిరాజు, ఎమ్‌పిటిసి డాక్టర్ శ్రీనువాసురావు, తెలుగు యువత అధ్యక్షులు గొర్లి గోపాలకృష్ణ, బొండా సన్నిదేముడు, సాలాపు గోవింధ, శ్రీరామూర్తి, మరియు అధికసంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సేవకే... ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : ప్రజలకు సేవ చేసేందుకే ప్రజా దర్బార్, డయల్ యువర్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్పష్టం చేశారు. నిరుపేద కుటుంబాలు సంతోషంగా వుండాలనే ఆకాంక్షతో... అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు చుట్టూ, కార్యాలయాల చుట్టూ పేద ప్రజలు తిరగకూడదనే ఉద్ధేశ్యంతోనే, నిర్విరామంగా ప్రజలతో వుండి ఇటువంటి కార్యక్రమాలు చేపడుతూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో రాష్ట్రంలోనే ఏ ప్లస్ సాధించిన సందర్భంగా గద్దిపల్లి అప్పన్న నేతృత్వంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ప్రతీ నిరుపేద కుటుంబానికి గూడు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని, దక్షిణంలోని మురికివాడల్లోని పేద ప్రజల దయనీయ పరిస్థితుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చా రామురెడ్డి, బర్రి కోదండం, గనగళ్ల సత్యవతి, పాడి కృష్ణ, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

### ఇంకోసారి ఏ భకుడైనా ఫిర్యాదుచేస్తే

## మీపై తగుచర్యలు తీసుకోవలసి వస్తుంది

సింహాచలం : సింహగిరిపై కొబ్బరికాయ ఒక్కింటికి రూ.40/-లు చెప్పున అధిక ధరకు అందిస్తున్నారని ఓ భక్తుడు సహాయ కార్యనిర్వహణాధికారి ఆర్వివిఎస్స్ ప్రసాద్ కు ఫిర్యాదు చేసారు. ఆ దుకాణ దారుణ్ని భక్తుడు ఏమయ్యా చిన్నకాయ అంత అధిక ధరకు అమ్ముతూన్నావు నీపై ఫిర్యాదుచేస్తాను అనగా నీ దిక్కున్నచోట చెప్పుకో అని ఏం దేవస్థానం వారికి డబ్బులు ఇస్తున్నాం అని అన్నారని సహాయ కార్యనిర్వాహణాధికారి వారికీ భక్తుడు తెలిపాడు. అందుకు సహాయ కార్యనిర్వహణాధికారి, పీఆర్వో లు కలసి కొబ్బరి కాయల దుకాణం వద్దకు వెళ్లి ఏమయ్యా కొబ్బరికాయ దేవస్థానము నిర్ణయించిన రూ.10/- ధరకు మించి రూ.40/- రూపాయలకు అమ్ముతున్నావని మీపై ఫిర్యాదు వచ్చింది దీనికి ని సంజాయిషీ ఏంటి అని దుకాణదారుణ్ని ప్రశ్నించారు. అందుకు అదికాదండి చిన్నకాయలు 4 కలసి రూ.40/- చెప్పానని అధికారికి సమాధానం ఇచ్చారు. దేవస్థానము వారు బహిరంగ వేలంలో కాయ ఒక్కింటికి రూ.10/-లు కాయసైజు ఫలానా ఉండాలని నిర్ణయించటం జరిగిందికదా మారేందుకు చిన్న కాయలు అధిక ధరకు అమ్ముతున్నావు అని అధికారం ప్రశ్నించారు. ఇంకోసారి ఏ భకుడైనా ఫిర్యాదుచేస్తే మీపై తగుచర్యలు తీసుకోవలసి వస్తుందని అధికారి దుకాణాదారుణ్ని హెచ్చరించటం జరిగింది.

## టీడీపీ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోండి



కంచరపాలెం: 37వవార్డు పరిధిలో గల అంబేద్కర్ ఎస్టేట్ లో శుక్రవారం ఇంటింటికి తెలుగుదేశం కార్య క్రమం గ్రామంలో గల ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు. 37వవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పరావు ట్యాబ్ లో వారు ఇచ్చిన సంక్షిప్త సమాచారాన్ని రాష్ట్ర పార్టీ ఆఫీస్ కి చేరవేయడమైనది. వారికీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరంగా తెలియజేశారు. ఇంకా చంద్రన్న భీమా 18సంవత్సరాల నుండి 69 సంవత్సరాలలో వయసుగల ప్రతి అసంఘటిత కార్మికులు చేసుకోవాలని దగ్గరుండి చంద్రన్న భీమా కూడా చేయిస్తున్నారు. కార్యక్రమంలో విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అవల నారాయణ స్వామి, వార్డ్ ప్రధాన కార్యదర్శి సిరసపిల్లి సత్య నారాయణరాజు, రొంగలి మహేశ్వరరావు, బొట్టా వెంకటరమణ, తాతారావు, శకుంతల, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చాలా గోపురాలు కూలిపోవడానికి

## రావిమొక్కలే కారణమనే విషయం తెలియదా...?

సింహాచలం :పేరు ప్రతిష్టలు సంపాదించిన సింహాచలం దేవస్థానం సింహాద్రినాధుని ఆలయం పట్ల అశ్రద్ధతో ఉందనే విషయం మరోమారు స్పష్టమయ్యింది. ఆలయ గోపురాల పైన, ప్రహారీగోడలపై, రావి, గడ్డి, పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. అప్పుడప్పుడు సింహాద్రినాధుని ఆలయ గోపురాలు, ప్రహరీ గోడలు పై భాగాన్ని పరిశీలిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రావి మొక్కలు గోపురాల పైనా చిన్నచిన్న శిల్పాల తొడుగులను కూడా చీల్చుకుని వస్తున్నాయి. గతకొద్ది కాలంగా అధికారులు గోపురాలపైనా, గోడలపైన మొక్కలను తొలగించటం మానేశారు. ఎప్పటికప్పుడు కార్యనిర్వహణాధికారి కోడూరి అచ్చుత రామ చంద్రమోహన్ సాంకేతి విభాగం అధికారు లకు ఆలయాన్ని పరిశుభ్రంగా ఉంచండి చెబుతూ ఉంటారు. అప్పటికి అలాగే సార్ రేపే ఆపని చేయిస్తాం అని చెప్పి తప్పించుకుంటారు. ప్రతి చిన్నవిషయం నేనే చూడాలంటే ఎలా అని పలుమార్లు అధికారులకు అక్షింతలు జల్లటం కూడా జరుగుతుంది.

అయినా అధికారుల తిరుమారదాయే. ఆలయ గోపురాలపై రావి మొక్కలు మొలుస్తుంటాయి. అందుకు సింహాద్రినాధుని ఆలయం ప్రత్యేకం ఏమి కాదు. అప్పుడప్పుడు బ్రహ్మోత్సవాలకు అంటే స్వామి వారి వార్షిక కల్యాణ ఉత్సవాలకు ఆలయ పైభాగంలో రంగులు వేయడంవంటి పనులు చేస్తున్నా ఈ మొలకను ఎవరూ గుర్తించక పోవడం గమనార్హం.

చాలా గోపురాలు కూలి పోవడానికి రావిమొక్కలే కారణమనే విషయం సింహాచలం దేవస్థానం సంబంధిత అధికారులకు గుర్తుండాలని పలువురు భక్తులు విమర్శిస్తున్నారు.

### రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు

## కెజిబివి ఐదుగురు విద్యార్థినిలు ఎంపిక

### ఎంపికైన విద్యార్థినీలను అభినందించిన ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు




సబ్బవరం: రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సబ్బవరం కెజిబివి పాఠశాల విద్యార్థినులు ఐదుగురు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక కెజిబివి పాఠశాలలో శుక్రవారం అభినందన సభ జరిగింది. ఈ అభినందన సభకు ముఖ్య అతిధులుగా ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు, సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనువాసరావు పాల్గొన్నారు. దేవరాపల్లిలో జిల్లా స్థాయి జోనల్ పోటీల్లో సబ్బవరం కెజిబివి స్కూల్ నుంచి డి.గౌతమి, జి.స్వాతి, యోగా క్రీడల్లోను డి.లీల, వాలీబాల్‌కు ఎస్.హరిత, చెస్‌కి ఎల్,హరిణ కుమారి స్టైఫండ్‌కి ఐదుగురు విద్యార్థినులు ఎంపికైయ్యారు. ఎంపికైన విద్యార్థినులను ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వలన విద్యార్థులకు మంచి శరీర ధారుడ్యం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిల్లో కూడా పాల్గొని రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అనంతరం ప్రభుత్వం సమకూర్చిన అల్యూమినియం పెట్టెలను కెజిబివి 200మంది విద్యార్థినీలకు ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంధ్య, ధనిమిరెడ్డి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

అనంతగిరి: మండలం ఎగువశోభ పంచాయతీ కు చెందిన మర్దగుడ గ్రామములో ఏపిఫ్‌డీసి శుక్రవారం సుమారు 300మంది కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈసమావేశంలో అరకు అనంతగిరి మండ లాలకు చెందిన కాఫీ కార్మికులు పాల్గొన్నారు

ఈకార్యక్రమం లో కాఫీ సంఘం ప్రధాన కార్యదర్శి సుందర్ అధ్యక్షతన జరిగినది ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమా మహేశ్వ్రరావు మాట్లాడుతూ కాఫీ కార్మికులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని 222 రుపాయ లు ఇస్తున్న కూలీరేటు ను 300రుపాయలు కు పెంచాలని అలాగె 22మందితో కమిటీ ఏర్పాటు చేశారు అధ్యక్షుడు గా గెమ్మెల సన్యాసిరావు. గౌరవ అధ్యక్షులు గా దీసరి గంగరాజును ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో అనంతగిరి మర్దగుడ హెక్టగుడ సుంకరమెట్ట బీసుపురం బార జోల తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు


### కష్టించి పనిచేసి

## విశాఖ ఉక్కు ప్రతిష్టను పెంచుదాం



గాజువాక: ఉక్కు కార్మికులు, యాజమాన్యం ఐక్యంగా కష్టబడి విశాఖ ఉక్కు ప్రతిష్టను పెంచుదామని విశాఖ ఉక్కు డైరెక్టర్(ఆపరేషన్) పి.కె.రత్ పేర్కోన్నారు. విశాఖ ఉక్కు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిబొడ్డు పైడిరాజు, ఛీఫ్ కో ఆర్డినేటర్ విళ్ళా రమోహన్‌కుమార్‌లు శుక్రవారం స్టీల్ ప్లాంట్ ఎడ్మిన్ బిల్డింగ్‌లో స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్(ఆపరేషన్) పి.కె.రత్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువను కప్పి, పుష్పగుఛ్చానిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా రత్ మాట్లాడుతూ పారిశ్రామిక సంబందాలు మెరుగుపడే విధంగా కార్మికులు యాజమాన్యం చేయి, చేయి కలిపి నడుద్దామని అన్నారు. కార్మికులు, యాజమాన్యం, యూనియన్స్ ఐక్యంగా ప్లాంట్ అభివృద్ధికి కృషి చేసి మరింత మెరుగైన ఫలితాలు సాధించి బావితరాలకు విశాఖ ఉక్కును అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో టియన్ టియుసి అధ్యక్షులు కరణం సత్యారావు, యూనియన్ జాయింట్ కోఆర్డినేటర్ పంచదార్ల ఉగ్రహం, యూనియన్ నాయకులు బలిరెడ్డి సత్యన్నారాయణ, గుమ్మల నర్శింగరావు, కత్తి ముత్యాలు, నంబారుదేముడు, డొక్కరమేష్, పాండ్రంగి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో విపత్తు ప్రమాద నియంత్రణ దినోత్సవం



.రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ ఉమామహేశ్వర రావు, డాక్టర్ కూటికుప్పల సూర్యారావు

## ఉత్సాహంగా బీచ్‌రోడ్డులో 3కె రన్

విశాఖపట్నం : విపత్తులు సంభవించిన నపుడు సకాలంలో స్పందించడం, తగిన నష్ట నియంత్రణ చేపట్టడం ఎంతో అవసరమని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగం శుక్రవారం ఉదయం బీచ్‌రోడ్డులో నిర్వహించిన 3కె రన్‌ను ఆయన ప్రారంభించారు. విపత్తు ప్రదాన నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ 3కె రన్‌ను వీసీ ప్రారంభించారు. విపత్తులు సంభవించినపుడు చేపట్టవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అప్రమత్తం చేయాలన్నారు. హుద్‌హుద్ సమయంలో తుఫాను తీవ్రతను ముందుగానే సాంకేతికత సహాయంతో పసిగట్టి ప్రజలను అప్రమత్తం చేయడంతో ప్రాణనష్టాన్ని నివారించగలిగారన్నారు. విపత్తు సంభవించినపుడు సత్వరం స్పందించి ఉపశమన చర్యలను తీసుకోవడం అవసరమన్నారు. జియో ఇంజనీరింగ్ విభాగం విపత్తు నిర్వహణ అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహిం చడం శుభపరిణామమన్నారు.వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ విపత్తులను నియంత్రించే విధానాలను తెలియజేయడం, ప్రజలను అప్రమత్తం చేయడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ఆచార్య పి.జగదీశ్వర రావు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రక్తదానం ఆవశ్యకతను గుర్తించాలి.....

ఆపద సమయంలో బాధితులకు అవసరమైన రక్తాన్ని అందించి ప్రాణాలకు కాపాడటం ఎంతో మహోత్తర అంశమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. విపత్తు ప్రమాద నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో నిర్వహించిన రత్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు.

డాక్టర్ కూటికుప్పల సూర్యారావు మాట్లాడుతూ విపత్తులు సంభవించినపుడు క్షతగాత్రులను రక్షించడం, బాధితులకు తగిన వైద్యం అందించడం ఎంతో అవసరమన్నారు. ఇటువంటి విపత్కర సమయాలలో రక్తం అందించి బాధితులకు ప్రాణాలను రక్షించాల్సి ఉంటుందన్నారు. యువత సమాజానికి మంచి సందేశాన్ని అందించే విధంగా రక్తదాన శిబిరం నిలచిందన్నారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ఆచార్య పి.జగదీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తాన్ని సేకరించి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి అందించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# నిలిచిన ఆన్‌లైన్..వెనుదిరిగిన బాధితులు...


సీఐతో మాట్లాడుతున్న బాధితులు

పార్వతీపురం: అగ్రిగోల్డ్ బాధితులకు సంబంధించిన వివరాలను సీఐ కార్యాలయంలో గురువారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే మొదటిరోజు 51 వరకు నమోదు కాగా, రెండోరోజు శుక్రవారం ఆన్‌లైన్ ఇబ్బంది పెట్టడంతో కొద్దిపాటి మాత్రమే జరగడంతో గంటలకొద్ది బాధితులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కొంతమంది బాధితులు తమ గ్రామాలకు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. గత రెండురోజులుగా స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేస్తున్న విషయం తెలిసిందే. అయితే శుక్రవారం నెట్‌వర్క్ స్తంభించడంతో బాధితులు ఆందోళన చెందారు. దీంతో వారంతా ఒక్కసారిగా సీఐ జి.రాంబాబు, ఎస్ఐలను వేడుకున్నారు. ఆన్‌లైన్ జరుగుతున్నట్లు తెలిసిన బాధితులంతా ఒక్కసారిగా సీఐ కార్యాలయానికి రావడంతో గందరగోళం నెలకొంది. ఎవరెవరికి ఎప్పుడు ఆన్‌లైన్ చేస్తారో వివరాలను తెలియజేస్తే అప్పుడే వస్తామని బాధితులు చెప్పడంతో సీఐ రాంబాబు బాధితులతో కొంతసేపు మాట్లాడారు. ఏఏ గ్రామాలకు ఎప్పుడు నిర్వహిస్తామన్నది ఇదివరలోనే తెలియజేశామని, బాధితులు దీన్ని గమనించాలన్నారు. ఎంతమంది బాధితులున్నారో అంతమంది వివరాలను కూడా ఆన్‌లైన్‌లో పొందురుస్తామని, దీనికి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. అలాగే ఏజెంట్లు ఆయా పరిధిలోగల ఖాతాదారులకు అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ చేసేందుకు తగిన పత్రాలు, బాండ్లు తీసుకొచ్చేలా చూడాలని సూచించారు. ఇదిలాఉండగా పలు గ్రామాల నుంచి ఆన్‌లైన్ కోసం వచ్చిన బాధితుల వివరాలు నమోదు చేయకపోవడంతో వారంతా వెనుదిరగాల్సి వచ్చింది. ఇప్పటికైనా గ్రామాల్లో ఉన్న బాధితులకు ఏఏ పత్రాలు ఉండాలి, ఎప్పుడు రావాలి అన్న వివరాలను తెలియజేయాలని పలువురు కోరుతున్నారు.

# సూపరింటెండెంట్ ఉంటేనే మెరుగైన వైద్య సేవలు

## అత్యవసర విభాగంలో అన్నీ కేజిహెచ్‌కి రిఫర్



నర్సీపట్నం ఏరియా హాస్పటల్

నర్సీపట్నం : ఏరియా హాస్పటల్‌లో సూపరిండెంట్ సుధాశారదా ఉంటేనే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. అత్యవసర విభాగంలో ఉండే వైద్యులు మధ్యాహ్నం నుండి ఎక్కువ శాతం కేజిహెచ్‌కే పంపేసి చేతులు దులుపేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే డాక్టర్ ప్రణతి గురువారం మధ్యాహ్నం నుంచి విధుల్లో ఉన్నారు. 2 గంటల నుంచి రాత్రి 9.20గంటలకు 54 మంది రోగులు వచ్చారు. ఇందులో 26 మంది ఇన్‌పేషెంట్లుగా చేరారు. మిగతా వారు మాత్రలు, ఇంజక్షన్‌లు తీసుకొని ఇంటికి వెళ్లిపోయారు. రాత్రి 8.30 గటంల నుండి 9.30 గంటల లోపు నలుగురు మాత్రమే రోగులు వచ్చారు. అప్పటి నుండి12 గంటల వరకు ఒక్కరోగి రాలేదు. ఇన్‌పేషెంట్లలో అధికం డెలివరీలకు వచ్చిన వారే ఉన్నారు. సాయంత్రం 3 నుంచి 5 గంటల లోపు నలుగురు రోగులు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో వచ్చారు. కనీసం వారికి ప్రథమ చికిత్స కూడా చేయకుండా విశాఖ కేజిహెచ్‌కు వెళ్లిపోండని రిఫర్ చేసేశారు. లబోదిబోమంటూ వీరు ఒక్కొక్కరు 3వేలు అంబులెన్స్‌కి చెల్లించి వెళ్లారు. ఇందులో ఒక్క రోగి స్థోమత లేక స్థానిక వైద్యురాలు డాక్టర్ నళినీప్రసాద్‌ని సంప్రదించగా ప్రథమ చికిత్స చేశారు. సదరు రోగి విశాఖ వెళ్లకుండా ఇంటికి వెళ్లి సుఖవంతమైన ఆరోగ్య పరిస్థితుల్లోనే ఉన్నారు. ఇటీవల గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగు అగ్ని ప్రమాదానికి గురయ్యారు. ఏరియా ఆసుపత్రికి తీసుకొస్తే విశాఖ కేజిహెచ్‌కు రిఫర్ చేశారు. సగటు ఉపాధ్యాయులంతా ధర్నా, ఆందోళన చేపట్టడంతో ఇక్కడే ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు. ఇలా అయితే పేదల పరిస్థితి ఎలా అని పట్టణ ప్రజలు, ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా పద్ధతి మారాలని ప్రజలు కోరుతున్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు అనేక సదుపాయాలు

## ఎంఇఒ కాగిత అప్పారావు


విద్యార్థినిని అభినందిస్తున్న ఎంఇఒ

రావికమతం : ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థులకు అనేకమైన రాయితీలు కల్పిస్తుందని ఎంఇఒ కాగిత అప్పారావు అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో రావికమతం మండలం భవిత కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్వశిక్షా అభియాన్ ద్వారా భవిత కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా దివ్యాంగులకు పలు రకాల సేవలు అందిస్తుందన్నారు. ముఖ్యంగా వికలాంగులను సకలాంగులుగా చేసేందుకు స్పీచ్‌థెరిపిఫిజికల్ ట్రైనింగ్ వంటి ప్రోగ్రామ్‌తో పాటు మండలంలో గల ప్రతీ పాఠశాలలను సహిత క్లబ్‌లు ఏర్పాటు చేసి సకలాంగ విద్యార్థులతో సమానంగా అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పట్ల మేము దివ్యాంగులము అనే ఆలోచన వారికి కలగకుండా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌ఐలు మహాలక్ష్మినాయుడు, జగన్నాథ్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామంలో అభివృద్ధి చేయాలని ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నాతవరం : జిల్లేడిపూడి పంచాయతీ శివారు వై.యంకయ్య పాలెం గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ లోక్‌జనశక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్‌వి.సూర్యచంద్ర ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కనకరావుకు వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామలో పూర్వం ఏర్పాటు చేసిన మట్టి రోడ్లు తప్ప పక్కా సిమెంట్ రోడ్లు లేవన్నారు. వర్షం వచ్చినప్పుడు రోడ్లు బురదమయంగా అవుతుందన్నారు. డ్రైనేజీలు లేక వర్షం నీరు గ్రామంలోనే స్తంభించి మురుగునీరు వలన దోమల జ్వరాలు రోగాలు తరచూ వస్తున్నాయన్నారు.

దీని వలన తక్షణ డ్రైనేజీతో పాటు రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నూకరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అప్పయ్యస్వామి అంబలం పూజ


అంబులంపూజలో పాల్గొన్న అయ్యప్పస్వాములు

పార్వతీపురం:పట్టణంలోని ముత్తావారివీధిలో హరిహరపుత్ర అయ్యప్పస్వామి సన్నిదానంలో శుక్రవారం అంబులంపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సన్నిదానంలో దీక్షపొందుతున్న 55 మంది అయ్యప్పస్వామి మాలదారణ ధరించిన భక్తులతోపాటు ఈ ప్రాంతానికి చెందిన పలువురు భక్తులు పాల్గొని అయ్యప్పకీర్తనలు ఆలపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన ఈ పూజల్లో భక్తులకు తీర్థప్రసాదాలను సన్నిదానం నిర్వాహకులు అందించారు. ఈ సందర్భంగా వెంకటరమణస్వామి, బాబూరావుస్వామి, శంకరరావుస్వామి ఆధ్వర్యాన నిష్టతో ఈ పూజలు నిర్వహించడం పలువురిని ఆకట్టుకుంది. పట్టణంలోని సన్నిదానాలకన్నా ఈ సన్నిదానికి ఒక ప్రత్యేకత ఉందని నిర్వాహకులు తెలిపారు.

# ఫ్లైఓవర్ పనులతో స్తంభిస్తున్న వాహనాలు

పార్వతీపురం: పట్టణంలోని కొత్తవలస రైల్వేఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరగడంతో వాహనరాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీప్తి లాడ్జి వద్ద రోడ్డును మూసివేయడంతో భారీ వాహనాలు బైపాస్‌రోడ్డుగుండా మళ్లించడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ప్రతిరోజూ గంటలకొద్ది ట్రాఫిక్ స్తంబించడంతో పలువురు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలాఉండగా ఒకవైపు ఫ్లైఓవర్ నిర్మాణపనులు, మరోవైపు రైల్వేగేటు పడటంతో వందల సంఖ్యలో వాహనాలు ప్రధాన రహదారిగుండా వెళ్లడం వల్ల ఉదయం పూట పాఠశాలకు వెళ్లే విద్యార్థుల పాఠశాల బస్సులు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే ప్రధాన రహదారిలో గురువారంపూట సంత జరగడం వల్ల రోడ్లపైన పశువులు అమ్మకాలు జరపడంతో అటు ఒడిశావైపు, ఇటు విజయగనరం వెళ్లే భారీ వాహనాలు ఆగడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


సంతవద్ద నిలిచిన వాహనాలు

# కోట్లు ఖర్చయినా గిరిజనాభివృద్ధి అంతంత మాత్రమే

మెంటాడ: గిరిపుత్రుల అభివృద్ధి కోసం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా అభివృద్ధి మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించేందుకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం శూన్యం. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత కారణంగా ఈ బాల కార్మిక వ్యవస్థ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ప్రతి గ్రామంలోను చిన్నారులను పాలేరుగాను వ్యవసాయ పనుల్లో పెట్టి వారి బంగారు జీవితాన్ని బుగ్గి పాలు చేస్తున్నారు. ఎందరో నేతలు మారుతున్నా ఎన్ని కొత్త చట్టాలు చేస్తున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయని, మా బతుకులు తెల్లారడం లేదని వాపోతున్నారు. నేటి జాలలే రేపటి భావిపౌరులు అని నినాదం చేస్తున్న నేతలు మా తల రాతలు మార్చడం లేదని బాల కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓట్ల కోసం ఆరాట పడుతూ పదవుల కోసం పాకులాడుతున్న నాయకులకు బావి భారత బతుకులు బాగు చేయాలనే తలంపు ధ్యేయం లేకపోవడం శోచనీయం, బాలలుగా భారతా వనిలో పుట్టడంశాపమో స్వతంత్ర స్వర్ణోత్సవాలు జరుపుకున్న ఈ భారతా వనిలో ఇంకా భానిస బతుకులు తెల్లారడం లేదు. తమకు చదువుకోవాలని, పలక బలపం పట్టాలని కేరింతలు యోడుతూ పాఠశాలలకు వెళ్ళాలని ఉంటుంది కాని పూట గడవని తమ పేద బతుకులు తమ భవిష్యత్తును తెల్లారనిస్తాయా? అని పసి హృదయాలు బోరున విలపిస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో పసివారు పశువుల కాపరులుగా, మరికొంత మంది చంటి పిల్లలను ఆడిస్తూ ఉంటారు. మైదాన ప్రాంతాల్లో ఒడి మధ్యలో మానేసిన యువతకు విద్యాబుద్దులు నేర్పించాలనే దృఢసంకల్పంతో ప్రభుత్వం రాత్రి బడులను నెలకొల్పింది. బడుల నిర్వహణకు వలంటీర్లను నియమించింది.

వీరి కోసం కోట్లాది రూపాయలు పుస్తకాలు, ఆట వస్తువులు, కుట్టు మిషన్లు, ఇలా అనేక వాటి కొరకు లక్షలాది రూపాయిలు మంజూరు చేసి ఖర్చు చేస్తున్నది. అయితే మండలంలో ఎక్కడా కేంద్రాలు తెరుచుకున్న దాఖలాలు లేవు. వీటి కోసం ఖర్చు చేస్తున్న సొమ్ము బూడిదలో పోసిన పన్నీరు గానే మిగులుతొందని పలువురు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు చర్యలు, చేపట్టి గిరిజన విద్యార్థులకు విద్య అందేటట్లు చూడాలని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించాలని పలువురు కోరుతున్నారు.

# చంద్రన్న బీమా పథకం పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల


చంద్రన్న భీమా పథకాన్ని అందించిన ఎమ్మెల్యే కోళ్ల

కొత్తవలస : ఈ మండలం చింతలదిమ్మ గ్రామంలో మృతి చెందిన సారిపాక పైడిరాజు కుటుంబానికి చంద్రన్న భీమా పథకాన్ని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి గురువారం అందించారు. చనిపోయిన కుటుంబానికి తక్షణ సహయం క్రింద రూ.5000/- అర్ధిక సాయాన్ని వెలుగు సంస్థ నుంచి అందించవలసిన సహాయాన్ని ఎమ్మెల్యే అందించారు. చంద్రన్న భీమా క్రింద 2 లక్షలు మంజురయ్యాయని వీటిని త్వరలో అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తిక్కన చినదేముడు, వైస్ ఎంపిపి పాలమరశెట్టి రాజన్న, ఎమ్‌పిటిసి యల్లపు సూరిబాబు, వెలుగు ఎడిఎం ఉమామహేశ్వరరావు, అప్పారావు, వల్లెపు కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

# 2 రోజుల పాటు ఇంటింటికి తెలుగుదేశం

దత్తిరాజేరు: ఈ నెల 14వ తేదినుంచి 2 రోజుల పాటు ఇంటింటికి తేదాపా కార్యక్రమం నిర్వహిస్తున్నాట్టు ఆ పార్టీ మండలకన్వీనర్ బోడసింగి సత్తిబాబు తెలిపారు.

14న గుచ్చిమి, చుక్కపేట, దత్తిగ్రామాలు, 15న గాభ్యాం, దత్తిరాజేరు, భూపాలరాజపురం గ్రామాల్లో ఇంటింటి తేదాపా కార్యక్రమం ఉంటుందన్నారు.

## "సిపిఎస్" పింఛను విధానంపె శిక్షణ కార్యక్రమం

దత్తిరాజేరు: ఈ నెల 15న విజయనగరం జిల్లా పరిషత్తులో సమావేశ మందిరంలో "సిపిఎస్" పించను విధానంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఉంటుందని యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా- సమస్యలు పరిష్కారానికి డిమాండ్

కొత్తవలస: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వియ్యంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల అంగన్‌వాడీ కార్యకర్తలు కొత్తవలసలో ధర్నా చేసారు. సిఐటియు డివిజన్ కార్యదర్శిలో గల అప్పలరాజు, ప్రాజెక్టు నాయకులు సిహెచ్.తులసి, యు.ధనలక్ష్మి, ఎన్.మహాలక్ష్మి ఆద్వర్యంలో అంభేద్కర్ జంక్షన్ నుంచి కుమ్మరి సింబరిలో గల ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సిడిపిఒకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డేగల అప్పలరాజు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో నగదు బదిలీ విదానాన్ని ప్రవేశపెట్టవద్దని, కేంద్రాలకు కుదింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

కొత్తవలస: బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనిచేస్తుందని ఎస్.కోట. ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. ఇంటింటికి టిడిపి పార్టీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంగళపాలెం, దేశపాత్రునిపాలెం, చింతపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి ఆన్‌లైన్ చేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య ఉన్న నిర్భయంగా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. మీ సమస్యలను ఆధార్ లింకేజ్‌తో గ్రామాల్లోనే ఆన్‌లైన్ చేయిస్తున్నట్లు తెలిపారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ నిధులు 4500కోట్లు రాష్ట్రానికి రాకుండా ప్రతిపక్షనాయకుడు రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ప్రతిపక్షనాయకుడు చేయనటువంటి పనిని జగన్‌మోహనరెడ్డి చేస్తున్నారన్నారు. దీని కారణంగా రాష్ట్రంలో ఉపాధి హామీ బకాయిలు ఉన్నాయన్నారు. చంద్రన్నబాట, నీరుచెట్లు, చెక్‌డాంలు నిర్మాణాలు నిలిచిపోయాయన్నారు. ఈ సందర్భంగా దేశపాత్రుని పాలెంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో వంటపాత్రలకు సర్పంచ్ ఏరువాక రమణ 5వేల చొప్పున ఆర్థికసహాయం అందించారు. మంగళపాలెం, రెల్లి కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రాలకు అందించారు.

దేశపాత్రుని గ్రామంలో రామాలయం నిర్మాణానికి జి.ఎస్.ఎఫ్. నిధులు సమకూర్చడానికి కృషి చేస్తానని తెలిపారు. గనిశెట్టిపాలెం గ్రామంలో రామాలయం నిర్మాణానికి శిథిలావస్థలో ఉన్న ఆలయాల పున: నిర్మాణ (జి.జి.ఆర్) నిధుల నుంచి 19.30 లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పాలమరశెట్టి రాజన్న, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ళ వెంకటరమణ, జడ్పీటిసి కోళ్ళ రమణమ్మ, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు తిక్కాన చినదేముడు, దుర్గా ఉమేష్, నక్కరాజు చినరాము, నవీన్, ఏరువాక రమణ పిహెచ్‌సి చైర్మన్ కనకల శివ, పి.రత్నాజీ, తదితరులు పాల్గొన్నారు.

**In the Honourable Court of the Judge family court at Visakhapatnam.**
**OP 1408/2015**

**Between:**
**M.Siva Rama Krishna ...Petitioner**
**And:**
**M.Padma @ Durga & Anr ...Respondents**

**NOTICE**

**To,**
**R2 : K.Venkateswarlu, Hindu,**
**36 yrs, Puritipenta,**
**Gajapathinagaram Mandal,**
**Vizianagaram District.**

Please take notice that the above named petitioners has instituted the above case against you and the same stands posted to **07-11-2017** for your appearance, on that day at **10.30 AM** you should appear either in person or through an Advocate without fail else the matter will be determined in your absence exparte.

**P.Rama Rao(Ramu)**
**Advocate,**
**Visakhapatnam.**
**Cell : 98486 03003**

# విజయభాను

## సంపాదకీయం

### పకడ్బందీగా దోష నిరూపణ

సంచలనాత్మకమైన ఆరుషి హత్య కేసులో ఆమె తల్లిదండ్రులకు ఎట్టకేలకు విముక్తి లభించింది. ఆరుషి, నౌకరు హేమ్‌రాజ్ హత్య కేసులో ఆమె తల్లిదండ్రులు రాజేశ్ తల్వార్, నూపుర్‌లను దోషులుగా నిర్ధారించడానికి తగిన ఆధారాలు లేవని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. 2013 నవంబర్ 25న సీబీఐ ప్రత్యేక కోర్టు తల్వార్ దంపతులు దోషులని తీర్పు ఇచ్చి జీవిత ఖైదు విధించింది. దీంతో తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు. సీబీఐ ఈ కేసులో సుప్రీంకోర్టుకు అపీలు చేసుకునే అవకాశం ఉన్నది. అయితే తమ దగ్గర ఉన్న ఆధారాలు, ప్రజాభిప్రాయం వంటి అనేక విషయాలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయించుకోవలసి ఉంటుంది. 2008 జనవరిలో ఢిల్లీ శివారులోని నోయిడాలోని సొంత ఇంటిలో ఆరుషి అనే పధ్నాలుగు ఏండ్ల బాలిక హత్యకు గురైంది. అదే రోజు హేమ్‌రాజ్ అనే నౌకరు హత్య కూడా జరిగింది. కానీ ఆయన మృతదేహం ఇంటి మిద్దెపై ఉన్నట్టు మరుసటి రోజు గానీ గుర్తించలేకపోయారు. ఈ కేసులో పోలీసులు, ఆ తరువాత సీబీఐ బృందం తల్లిదండ్రులపై, ముగ్గురు నేపాలీ పనివారిపై దర్యాప్తు జరిపిన తీరు తీవ్ర ఆక్షేపణకు గురైంది. బాలిక వ్యక్తిత్వంపై, తల్లిదండ్రుల జీవన విధానంపై పోలీసులు వెల్లడించిన అభిప్రాయాలు కూడా తీవ్ర విమర్శలకు తావిచ్చాయి. ఈ కేసులో దర్యాప్తు యంత్రాంగ వైఫల్యం అనేక సందర్భాలలో వెల్లడైంది. దర్యాప్తు సంస్థ అనుమానం ఆరుషి తల్లిదండ్రుల మీదే ఉన్నది కానీ, వారే దోషులని తగిన ఆధారాలు చూపలేకపోయింది. దీంతో వారే దోషులని చెప్పలేని పరిస్థితి. అయితే తల్లిదండ్రులు నిర్దోషులనే వాదన కూడా బలంగానే ఉన్నది. తల్లిదండ్రులను దోషులుగా చూపించడం కోసం సాగిన దర్యాప్తు తీరు తెన్నులను తప్పు పట్టిన వారూ ఉన్నారు. దర్యాప్తు అధికారులు తల్లిదండ్రులకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం కూడగట్టడానికి అనుసరించిన విధానమైతే తీవ్ర విమర్శలకు గురైంది. ఆరుషి తల్లిదండ్రులే హంతకులంటూ నిరంతరం వెంటాడుతుంటే, వారు తమ బిడ్డ మరణం పట్ల ఈ తొమ్మిదేండ్లలో కనీసం తృప్తిగా ఏడువలేక పోయారని, హంతకులు స్వేచ్ఛగా తిరుగుతుంటే, ఈ బాధితులు తమకు బిగిసిన ఉచ్చు నుంచి బయట పడటానికి ఎంతో క్షోభ అనుభవించారని వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దర్యాప్తు అధికారులు చేసిన ఆరోపణల వల్ల సామాజికంగా తలెత్తుకోలేని పరిస్థితి ఏర్పడ్డది. వీరు హంతకులని నిస్సందేహంగా నిరూపించలేని నేపథ్యంలో- ఏ నేరానికి వీరు ఈ శిక్ష అనుభవించవలసి వచ్చిందనే ప్రశ్న తలెత్తుతున్నది. అనేక మలుపులు తిరిగిన ఈ రెండు హత్యల కేసులో ఇంతకూ హంతకుడు లేదా హంతకులు ఎవరు? దోషులు ఎవరో నిరూపణ కాకుండానే కేసు ముగింపునకు రావడమేమిటి? ఈ ప్రశ్నలు ఎవరికైనా కలుగడంలో ఆశ్చర్యం లేదు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనైనా, దోషులెవరో తేల్చవలసిందేనని భావించి, ఆధారాలు తగిన మేర లేకున్నా సరే, అనుమానం ఉన్న వారిపై నేరాన్ని మోపి చేతులు దులుపుకోవాలని అనుకోవడం సమర్థనీయం కాదు. పొట్టివాడు ఉరికంబానికి అందడం లేదు ప్రభూ అంటే, అయితే పొడుగు వాడిని పట్టుకొచ్చి ఉరితీయండి అనే విధంగా వ్యవస్థ ఉండకూడదు. ఈ కేసులో దోషులెవరో సందేహాతీతంగా రుజువు కాలేదు. కానీ ఈ కేసులో సందేహాతీతంగా స్పష్టమైనది మాత్రం- అక్కడి పోలీసుల అసమర్థత. నేరం జరిగిన చోట ఆధారాలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకొని, వాటిని సేకరించాలనే కనీస అవగాహన వారికి లోపించింది. అపోహలు, వ్యక్తిగత దురభిప్రాయాలు దర్యాప్తులో కేసును నడిపించడంలో ప్రధాన పాత్ర వహించాయి. ఆరుషి హత్య విషయం తెలిసిన తరువాత, ఆ నివాసాన్ని మొత్తం గాలిస్తే, మిద్దెపై పడి ఉన్న నౌకరు హేమ్‌రాజ్ మృతదేహం అదే రోజు కనిపించేది. కానీ మొదటి రోజు హతుడే హంతకుడనే నిర్ధారణకు వచ్చారు. అక్రమ సంబంధం, వివాహేతర బంధాలు అంటూ రంజైన కథనాలను మీడియా ద్వారా వినిపించారు. సీబీఐ న్యాయస్థానం కూడా దోషులెవరో తేల్చకుండా కేసుకు ముగింపు పలుకడాన్ని జీర్ణించుకోలేక పోయింది. దీంతో కేసు మళ్ళా దర్యాప్తు చేపట్టే దశలో, తల్లిదండ్రులే దోషులనే భావన చుట్టూ దర్యాప్తు తిరిగింది. మొదటగా- ఈ కేసులో నేరస్థులను నిర్ధారించలేక పోయామనే విషయాన్ని ఆత్మవంచనకు పాల్పడకుండా అంగీకరించాలె. దీంతో ఈ పరిస్థితికి కారణమేమిటనే ప్రశ్న ముందుకు వస్తుంది. దర్యాప్తు యంత్రాంగంలోని లోపం బయట పడుతుంది. దర్యాప్తు తీరుతెన్నులు మారిపోతే, ఒక్క ఆరుషి కేసే కాదు, దేశంలోని అన్ని కేసుల పరిష్కారం సులభమవుతుంది. బాధితులకు న్యాయం జరుగుతుంది. దోష నిరూపణ పకడ్బందీగా జరుగుతుంది, నిర్దోషులపై నింద పడదు. దోషుల నిర్ధారణ జరుగాలని మళ్ళా దర్యాప్తుకు ఆదేశించిన సీబీఐ కోర్టు, ఆ

## చంద్రన్న బీమా నష్టపరిహారం పంపిణీ

పరవాడ : పరవాడమండలంలో రావాడ పంచాయితీ పరిధిలో గల బొట్టవానిపాలెంకు చెందిన బంధం సోమరాజు మృతి చెందారు. చంద్రన్న బీమా పథకం లో భాగంగా మృతుని కుటుంబానికి రూ.రెండు లక్షలు అందజేయ నున్నారు. తక్షణ సాయంగా రూ.ఐదు వేలు అందజేశారు. ఈ కార్యక్రమం లో జన్మభూమి కమిటీ సభ్యులు చిన్న, జోగినాయుడు, రాజు, పుష్ప, లక్ష్మి, బీమా మిత్ర యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.



## జనవరిలో కొత్త రేషన్‌కార్డులు, కొత్త పింఛన్లు

### ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: జనవరిలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో అర్హులకు కొత్త రేషన్‌కార్డులు, కొత్త పింఛన్లు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. విశాఖ దక్షిణం, 29వవార్డు, అచ్చియమ్మపేట ప్రాథమిక పాఠశాల సమీపంలో శుక్రవారం పేద ప్రజల కోసం ప్రత్యేక దర్బార్ నిర్వహించారు. ప్రజల నుండి వినతులు, సమస్యలు స్వీకరించారు. వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సత్వరం పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశిం చారు. రేషన్ కార్డులు, పెన్షన్లు కోసం దర ఖాస్తు చేసుకున్నామని, ఇంకా రాలేదని పలువురు మహిళలు, వృద్ధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రేషన్‌కార్డులు, పెన్షన్లు అందించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి రేషన్‌కార్డులు అంద జేస్తామని వివరించారు. అదేవిధంగా అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వ గృహాలు అందజేస్తామని, దశల వారీగా గృహాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చా రామురెడ్డి, బంటుపల్లి సూర్య నారాయణ, సత్య నారాయణ, బర్రి కోదండం, గద్దిపల్లి అప్పన్న, సత్యవతి, పాడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాడి తరలింపు విషయంలో ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

### ఆనందోత్సాహంలో తాడి గ్రామస్తులు



పరవాడ:పరవాడ మండలములో తాడి ఒక గ్రామము. తాడి తరలింపు విషయములో అప్పటిలో ఎన్నో ధర్నాలు జరిగాయి. ఆ కల ఈనాటికి నేరవేరబోతుందని పెందుర్తి శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. శుక్రవారము మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా హజరైనారు. అనంతరము ఆయన మాట్లాడుతూ తాడి తరిలింపుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అని అన్నారు. కొంత వ్యవధిలో తాడి తరకలింపు ప్రక్రియ ముందుకు సాగుతుందిని పెందుర్తి శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. అప్పటిలో తాడి తరలింపు ప్రక్రియ కోసము నేను, మాజీ ఎమ్‌పిపి మాదంశెట్టి నీలబాబు, చింతకాయల ముత్యాలు, నాయకులు, కార్యకర్తలు అనేక ధర్నాలు చేశామని అన్నారు.

ఆ కల నేటికి నేరవేరబోతుందని అన్నారు. ఈ విషయము తెలుసుకున్న తాడ ిగ్రామస్తులు ఆనందోత్సవములో తేలి ఆడుతున్నారు. ఈ కార్య క్రమంలో పరవాడ ఎమ్.పి.పి మాసవరపు అప్పల నాయుడు, జిల్లా ప్రాదేశికసభ్యులు పైల జగన్నాధరావు, మాజీ ఏమ్‌పిపి నీలబాబు, చింతకాయల ముత్యాలు, బొండా సన్ని దేముడు, ఎమ్ డి.ఒ.కరుణాకుమారి, పంచా యితీ విస్తారణాధికారి హేమహసుంధర్‌రావు, తాడి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో టీడీపీని విజయపథంలో నడిపించడానికి

### కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలి : ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస: రానున్న ఎన్నికలలో టిడిపి పార్టీని విజయపథంలో నడిపించడానికి కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఎస్.కోట నియోజకవర్గం టిడిపి పార్టీ విస్తృత స్థాయి సమావేశం స్థానిక శ్రీరామ కళ్యాణమండపంలో గురువారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తల సహాకారంతోనే నియోజక వర్గాన్ని అభివృద్ధి చెసామని అన్నారు. తాను రాజకీయ కుటుంబం నుంచి వచ్చినప్పటికి, నాకు రాజకీయ అనుభవం లేకపోయినా మీరందరి సహాకారంతో అన్ని వర్గాల ప్రజలకు చేరువుగా ఉంటు తగిన అభివృద్ధిని సాధించ గలిగామన్నారు. ఇంటింటి కార్యక్రమంలో 36వేల కుటుంబాలను కలసి వారి సమస్యలను తెలుసు కున్నానని అన్నారు. ప్రజలనుంచి 6 వేల వినతులు వచ్చాయని అన్నారు. నియోజకవర్గంలో 1000 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిచానని అన్నారు. 200 మంది భాదితుల వివరాలు పంపించామని, మరో 300 మంది ధరఖాస్తులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో అన్ని గ్రామంలో ఇంటింటికి కొలాయి కనెక్షన్ ద్వారా రక్షిత మంచినీటిని అందించడానికి 170 కోలాయిలు మంజూరికి కృషి చేసినట్లు తెలిపారు. భూగర్భ డ్రైనేజీ కోసం 100 కోట్లు ఖర్చు చేయనునట్లు తెలిపారు. చంద్రన్న భీమాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కవి సమయం

### 'ఊహా జనికములు'

సిరి సంపదలెల్లను ఒకరీతిన సాగిపోవు
లక్ష్మిదేవి ఎలా వస్తుందో! ఎలా పోతుందో!
తెలియకాయె
కూర్చుంటే డబ్బు!... నిలబడితే డబ్బు అన్నోళ్లు
నిలువ నీడ లేకపోయె
కూటికి కక్కూర్తియైన రోజుల్లో తండ్రి
డస్కులో దాచే పనికి రావన్న రాజుల పోడులు
వజ్రాలని పోల్చి - సినీ నిర్మాతలాయె... ॥సిరి॥
ఆకులు - అలములు తింటూ;
బ్రతుకు తెరువుకై పై గ్రామము వెడలె
పోలీసుల వెంటాడే భయంతో దొంగలు
విసిరిన బంగారు బిస్కెట్‌ల సూట్‌కేస్
దెబ్బతో జ్యూయలరీ షాపు ఓనర్‌లాయె
ఇరుగిల్లు - పొరిగిల్లు పప్పు రుబ్బి- అంట్లుతోమె
ఆడపడ్చు కొడుకులు, ఇంటి నిర్మాణ పనులలో
లంకెల బిందెలు కైవస్యమాయె
కారులో సికార్లు తిరిగెనాయె... ॥సిరి॥
గేదెల కాపరి - కాపరి పనికై;
పై దేశమేగి - నా దగ్గర వందలమంది
పనివాళ్లున్నారని - కాంట్రాక్ట్ కొరి
కోటీశ్వరుడై - ఎమ్.ఎల్.ఎ. ఆయె
అరటి గెలలు అమ్ముకొన్నాడు
షిర్డి బయలుదేరే, రైల్‌లో
లక్షల రూపాయల సూట్‌కేస్ చేతికందే
మధ్యదారి నుండే ఇంటికొచ్చె
ఎక్కడ చూసినా
రియల్ ఎస్టేట్ ఓనర్ ఆయె... ॥సిరి॥
కారు డ్రైవర్ కోట్ల రూపాయల సూట్‌కేస్
కొట్టుకుపోయె
ఎమిరా! ఇలాంటి పనిచేశావ్ అని ఓనర్
అడగగపోయె... అడిగితే తన గుట్టురట్టౌతుందని
నోరు మూసుకుపోయె
మిషనరీతో డబ్బు నోట్లు లెక్కించే
అంశముండే... అలాంటిది ఐ.పి.పెట్టుకొని
తిరగవల్సినాయె
రాజే కింకరుడాయె... ॥సిరి॥

...కవితా రచన
యల్.సిద్ధు
సెల్ నెం:7702977293

## పంచాంగం

మాసం : అశ్వీయుజ ; తిథి : దశమి తె.3.45; పుష్యమి ఉ.9.57; రా.వ.10.01ల 11.32 | శనివారం 14-10-2017

**మేషం** : వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు. బంధువులను కలుసు కుంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. **మిథునం** : స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. **కర్కాటకం** : బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలో చించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.

**మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత

# హనుమంతుని వేదాంత కథ

## సంకీర్తన



ఒక రోజు శ్రీ రాముడు హనుమంతుని దగ్గరికి పిలిచి హనుమా !నేను చెప్పిన వేదాంత విషయాలన్నీ విన్నావు కదా. దేహ, జీవ, పరమాత్మలకు సమన్వయము చేస్తూ చెప్పు అని కోరాడు .అదే శిరోధార్యంగా భావించిన పరమ భక్త శిఖామణి మారుతి శ్రీ రామా ! వేదాంత రహస్యము తెలిసిన తరువాత కూడా ఈ దేహం ఉన్నంత వరకు దేహాన్ని, జీవుణ్ణి , పరమాత్మను వేరు వేరుగానే భావించాలి .దేహ దృష్టితో పరమేశ్వరుని ధ్యానిస్తూ ,సేవించాలి. అన్ని భావాలను త్యజించి, శరణాగతి పొందాలి. ఇతరు లకు ఉపకారం చేస్తూ, వారు కూడా భగవంతుని స్వరూపంగా భావించి, సేవించాలి. ఇలాంటి దానినే భక్తి లక్షణం అంటారు. ఇదే విశిష్టాద్వైత సిద్ధాంతం. జీవుడు వేరు, పరమాత్మ వేరు అని భావిస్తూ, భగవంతుని స్మరిస్తూ ...భగవంతుని పూజలు చేస్తూ ...భగవంతుని మూర్తులను చూసి ఆనందిస్తూ ఉండటాన్నే ద్వైతం అంటారు. జీవుడు, పరమాత్మ ఒక్కరే .ఎందులోను భేదం అనేది లేదు అని భావనలో, ఆచరణలో చూపించటం జ్ఞాన లేక, విజ్ఞాన లక్షణం అంటారు. ఇదే అద్వైత భావన. దేహ బుధ్యాతు దాసోహం, జీవ బుధ్యాతు త్వదంశః ఆత్మా బుధ్యాతు త్వమేవాహం ఇతి మే నిశ్చితా మతిహ రామా ! దేహ దృష్టిలో నేను నీకు దాసుడిని .జీవ దృష్టిలో నీవు పరమాత్మవు. నీ అంశ చేత నేను జీవ స్వరూపుడను.పరమాత్మ దృష్టిలో నీవే నేను-నేనే నీవు. ఈ మూడు లక్షణాలు నాలోనూ, నీలోను ఉన్నాయి. ఇంక భేదానికి అవకాశమే లేదు. అని స్పష్ట పరచాడు హనుమంతుడు.. అంజనా నందనుడి సమాధానం విని పరమానంద భరితుడయ్యాడు దాశరథి. త్వమేవాహం, త్వమేవాహం అని చాలా సార్లు హనుమను అభినందించాడు. యత్రాస్తి భోగో నహి తత్ర మోక్షః యత్రాస్తి మోక్షో నహి తత్ర భోగః శ్రీ మారుతిశ్సేవన తత్పరాణాం భోగశ్చ, మోక్షశ్చ, కరస్థ యేవ అంటే ఎక్కడ భోగం ఉంటుందో అక్కడ మోక్షం ఉండదు. ఎక్కడ మోక్షం ఉంటుం దో అక్కడ భోగానికి అవకాశమే లేదు. కానీ శ్రీ హనుమ సేవా తత్పరులైన వారికి భోగమూ ,మోక్షమూ రెండు తప్పక లభి స్తాయి అని శ్రీ రాముడు వరం అను గ్రహించాడు. దానికి వెంటనే ఆంజనేయుడు నువ్వు శివుడవు. నేను భద్రుడను.నీకూ నాకు భేదమే లేదు అని చెప్పాడు.

### చిటికెల భాగవతం

అయోధ్యలో ఉన్నంత కాలం శ్రీ రామునికి సర్వ సేవలు హనుమంతుడే చేశాడు. ఇది చూసి సీత లక్ష్మణుడు, భరత శత్రుఘ్నులు చాలా బాధ పడుతున్నారు. వారికి రాముని సేవలు చేసే అవకాశమే రావటం లేదు. రాత్రి వేళల్లో సీతాదేవి చేయాల్సిన సేవలకు హనుమ అడ్డం వస్తున్నాడు. వీరంతా కలిసి ఆలోచించి,ఒక ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. అన్ని సపర్యలు తామే చేసేటట్లు హనుమకు మాత్రం అతి చిన్నది అయిన ఒక పని అప్పగించారు. అదే చిటికెల కార్యక్రమం .ఆ పనినైనా తనకు ఉంచినందుకు పరమానంద పడ్డాడు మారుతి. అందరికి అంగీకారమైన పరిష్కారం లభించింది. అయోధ్యలో ఉన్నంత కాలం శ్రీ రామునికి సర్వ సేవలు హనుమంతుడే చేశాడు. ఇది చూసి సీత, లక్ష్మణుడు,భరత శత్రుఘ్నులు చాలా బాధ పడుతున్నారు . వారికి రాముని సేవలు చేసే అవకాశమే రావటం లేదు .రాత్రి వేళల్లో సీతాదేవి చేయాల్సిన సేవలకు హనుమ అడ్డం వస్తున్నాడు. వీరంతా కలిసి ఆలోచించి, ఒక ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. అన్ని సపర్యలు తామే చేసేటట్లు హనుమకు మాత్రం అతి చిన్నది అరున ఒక పని అప్పగించారు. అదే చిటికల కార్యక్రమం. పగలంతా గడిచి పోయింది. సీతాదేవి శ్రీ రాముని గదిలోకి ప్రవేశించింది. హనుమ బయటకు వచ్చేశాడు. తలుపులు మూసేశారు దంపతులు. రాముడు ఎప్పుడు ఆవలిస్తాడో తెలీదు అందుకని హనుమ విడువకుండా చిటికెలు వేస్తూనే ఉన్నాడు. రాముడికి ఆవులింతలు వచ్చి, ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు. పథకం బెడిసికొట్టింది. మళ్ళీ అంతా సమావేశమై సేవలన్నీ ఆంజనేయుడే చేయాలి అని నిర్ణయించారు.

# చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన



యానాం : అతిపురాతన కేథలిక్ చర్చి మరమ్మత్తు అభివృద్ధి పనులకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు శంకుస్థాపన చేశారు. శుక్రవారం ఉదయం స్థానిక కేథలిక్ చర్చిలో రూ. 80 లక్షల వ్యయంతో చేపట్టే అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేశారు. వివిధ దేవాలయాలు, మసీదు, చర్చిలకు కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన నిధులతో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, పిడబ్ల్యూడి ఇఇ ఎస్. శేఖరన్ మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజినీ చర్చి ఫాదర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాటకరంగాభివృద్ధే లక్ష్యం

## సృజనాత్మక సమితి సిఇఓ విజయ్‌భాస్కర్

### 21న కాకినాడలో నాటక ప్రదర్శన




కాకినాడ : తెలుగు నాటకరంగంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని సృజనాత్మకత, సాంస్కృతిక సమితి సిఇఓ విజయ్‌భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక యంగ్‌మెన్స్ హ్యాపీ క్లబ్‌లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నాటకరంగ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దీనిలో భాగంగా 21 రోజులపాటు కాకినాడలో నాటకరంగ విభాగాలైన ఆంగికం, వాచకం, వస్త్రాలంకరణ తదితర అంశాలపై ఔత్సాహిక కళాకారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నాటకరంగ అభివృద్ధిలో భాగంగా సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆంధ్రప్రదేశ్ శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈ నెల 21న టాట్టు రాసిన నవల ఆధారంగా రూపొందించిన నాటక ప్రదర్శనను కాకినాడ గాంధీభవన్ దంటు కళాక్షేత్రం థియేటర్‌లో ప్రదర్శితమవుతుందని సమితి కార్యనిర్వహణాధికారి దీర్ఘాశి విజయ్ భాస్కర్ తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలో కూడా ఔత్సాహిక కళాకారులకు శిక్షణ ఇస్తామన్నారు. నాటకరంగంలో పద్యనాటకానికి ఎనలేని ఆదరణ ఉందని, పల్లె ప్రాంత వాసులు కూడా పద్యనాటకరంగాన్ని ఆస్వాదిస్తారన్నారు. అలాగే పౌరాణిక నాటకాలకు ఆదరణ ఉందన్నారు.

తెలుగు నాటకరంగాన్ని మంచి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక నిధులు కేటాయించారని, దీనిలో భాగంగా కాకినాడలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి రూ.2లక్షలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రముఖ దర్శకులు తూము శివప్రసాద్ మాట్లాడుతూ నూతన ఔత్సాహిక నటులకు నటనలో శిక్షణ ఇవ్వడం జరిగిందనీ, శిక్షణ పూర్తి చేసుకున్న నటులతో తన దర్శకత్వ సారధ్యంలో నాటక ప్రదర్శన ఉంటుందని, ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో యంగ్‌మెన్స్ హ్యాపీ క్లబ్ అధ్యక్షులు దంటు సూర్యారావు, సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫ్రాన్సిస్, శిక్షణకులు షాజహాన్ హుస్సేన్, జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై తెప్పోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

అన్నవరం : తూ.గొ.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి తెప్పోత్సవం 1-11-2017 న జరుగు తెప్పోత్సవం మరియు 4-11-2017 న జరుగు గిరి ప్రదక్షిణ అన్ని శాఖలు సమన్వయంతో దిగ్విజయంగా జరుపుటకు ఆర్డీవో అధ్యక్షన సమావేశం జరిగింది.ఈ సమావేశంనకు పోలీసు శాఖ మరియు రెవిన్యూ, ఫైర్, ఫిషరీష్, ఎపిఎస్ ఆర్టీసి, ఇరిగేషన్, పి.డబ్ల్యుడి, ఎపి ట్రాన్స్ కో,మెడికల్ అధికారులు హాజరైనారు. ఈ సమావేశంలో పోలీసు వారిని ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు అలాగే మెడికల్ శాఖ వారిని మెడికల్ క్యాంపస్ ఏర్పాటు ఇరిగేషన్ శాఖ వారిని పంపా రిజర్వాయర్ నందు నీటి నిలువలు తగ్గకుండా చూడటం మరియు ఎపి ట్రాన్స్ కో వారిని నిరంతరమైన విద్యుత్ సరఫరా ఇవ్వవలసినదిగా కోరడమైనది.అలాగే ఎపి ఎస్ ఆర్టీసీ వారిని భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా తిరుపతి నుండి సప్తగిరి బస్సులు తెచ్చి తిప్పవలసినదిగా కోరడమైనది. అలాగే తెప్పోత్సవం రోజు శ్రీ స్వామివారి ఫంటు పైకి వైదిక సిబ్బందిని మాత్రమే అనుమతించుటకు అంగీకరించారు. ఈ తెప్పోత్సవ మహోత్సవంనకు వీక్షించేందుకు వచ్చే విఐపిలు మరియు ఇతర ప్రముఖులు యావన్మంది భక్తులు, గ్రామస్థులు వీక్షించేందుకు వీలుగా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. ఈ సమావేశంలో నిర్ణయించారు.

# పర్యాటక అభివృద్ధి పనులు పరిశీలన

యానాం : ఐలాండ్ భూమలోని కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పరిశీలించారు. గౌతమి గోదావరి మధ్యలో గల ఐలాండ్-5 లో రూ. 9 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి త్వరతిగతిన పూర్తిచేసేలా పనులు వేగంవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ నాటికి పనులు పూర్తి అయ్యేలా సంబంధిత కాంట్రాక్టును ఆదేశించాలని అధికారులకు సూచించారు. స్తానిక రాజీవ్‌గాంధీ బీచ్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహం చుట్టూ వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రజాపనులశాఖ ఇఇ ఎస్ శేఖరన్, షీగల్స్ మేనేజర్ మురళీ, పిడబ్ల్యూడి ఎఇ మేడిశెట్టి శ్రీనివాసు పలువురు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు రుణభృతి ఇవ్వాలి

## వైఎస్ఆర్‌సిపి డిమాండ్

తాళ్లరేవు : నిరుద్యోగులకు రుణభృతి ఇస్తామని ఇచ్చిన హామీను తెలుగుదేశం ప్రభుత్వం తక్షణం అమలుచేసి రుణభృతిని విడుదలచేయాలని వైఎస్ఆర్‌సిపి నాయకులు టి. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల క్రితం టిడిపి పార్టీ అధ్యక్షులు సిఎం నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగులకు రుణభృతి ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలుచేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఒక్కొక్క నిరుద్యోగికి రూ. 72 వేలు చొప్పున చెల్లించవలసి ఉందని దానిని తక్షణం విడుదల చాయాలని ఆయన డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం ప్రజా ఆకర్షక పథకాలు అమలుచేస్తున్నామంటూ కల్లబొల్లి ప్రకటనలుచేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. టిడిపి మోసపూరిత ప్రకటనలు ప్రజలు నమ్మడం లేదన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగులకు రుణభృతి చెల్లించాలని లేదంటే ఉద్యోగ అవకాశాలైనా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు.

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి ముల మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.

అనంతరం సుగంధ ద్రవ్యాలను హోమ గుండంలో వేసారు. పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఈరంకి.జగన్నాధరావు ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేసారు.

# వృద్ధులకు పింఛన్ల పంపిణీ



యానాం : సాంఘిక సంక్షేమశాఖ ద్వారా వృద్ధులకు పింఛన్లను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పంపిణీచేశారు. శుక్రవారం ఉదయం స్తానిక ప్రభుత్వ అతిధిగృహం, మంత్రి క్యాంప్ కార్యాలయంవద్ద సాంఘిక సంక్షేమశాఖ ద్వారా 32 మంది వృద్ధులకు ఒక్కొక్కరి రూ. 2000, 3000 చొప్పున పింఛన్ల పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, సాంఘిక సంక్షేమశాఖ అధికారి చింతారామజోగి, అంగనవాడీ టీచర్లు తదితరుల పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి గూడు అర్హులకు రుణాలు అందిస్తాం

## - ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : ప్రతీ నిరుపేద కుటుంబానికి గూడు అందిస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రకటించారు. విశాఖ దక్షిణం 27వ వార్డులో శుక్రవారం ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ చేపట్టారు. ఇంటింటి కి వెళ్లివారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్కువ మంది రుణాలు అడగడంతో ఆయన వెంటనే స్పందించారు. వీలైనంత ఎక్కువమందికి గూడు అందించాలనే ఉద్దేశ్యంతో తీవ్రంగా శ్రమిస్తున్నామన్నారు. అదే విధంగా అర్హులైనవారికి ప్రభుత్వ రుణాలు సబ్సీడీతో అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవి కుమార్, డబ్ల్యు భాస్కర్, చిన రెహమాన్, బాపూ ఆనంద్, రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ జంతువధ కేంద్రాలను తక్షణమే మూసేయండి

## - సింహాచలం గోశాల నిర్వహణపై వారంలో నివేదిక - పశు సంతల్లో కనీస మౌలిక వసతులు కల్పించండి

## - విదేశీ జాతి శునకాల బ్రీడింగ్ కేంద్రాల నియంత్రణ - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్





విశాఖపట్నం : జిల్లాలో అక్రమంగా నిర్వహిస్తున్న జంతువధ కేంద్రాలను తక్షణమే మూసివేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా జంతు హింస నివారణ సంఘం సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లాలో జంతు సంరక్షణ నిర్వహణలో ఎదురవుతున్న పలు సమస్యలు, చోటుచేసుకుంటున్న పలు లోపాలను జిల్లా జంతు హింస నివారణ సంఘం సభుశీఏ్యలు మరియు విశాఖ జంతు సంరక్షణ సొసైటీ అధ్యక్షులు ప్రదీప్ కుమార్‌నాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ జిల్లా వ్యాప్తంగా ఎన్ని అక్రమ జంతు వధ శాలలు ఉన్నాయో వెంటనే నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించరు. నగరంలో ఇప్పటికే గుర్తించిన కేంద్రాలను అన్నిటినీ తక్షణమే మూయించేయాలని ఆదేశించారు. సింహాచల దేవస్థానం గోశాల నిర్వహణలో వస్తున్న పలు ఆరోపణలపై ఆయన స్పందిస్తూ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్యహణ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంటనే గోశాలను సందర్శించి గోపోషణలోని నిర్వహణ లోపాలపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. లేగదూడలను దత్తత ఇచ్చే విధి విధానాలను కూడా క్షణ్ణంగా పరిశీలించాలని సూచించారు. విదేశీ శునకాలను కూడా రోడ్లపై విచ్చలవిడిగా వదిలేయడం జరుగుచున్నందున అటువంటి బ్రీడింగ్ కేంద్రాలను గుర్తించి వాటి నిర్వహణను నియంత్రించాలని అధికారులను ఆదేశించారు.

జంతు హింస నివారణ విషయంలో హైకోర్టు జారీచేసిన ఆదేశాలను పటిష్టంగా అమలుచేయాలని ఆదేశించారు. తొలిసారిగా ఈ సొసైటీ సమావేశం నిర్వహిస్తున్నందున మండల స్థాయి కమిటీల విధులు, తీసుకోవాల్సిన చర్యలపై అవగాహనా రాహిత్యాన్ని ఉపేక్షిస్తున్నానని ఇకపై ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తిస్థాయిలో అవగాహన కలిగిఉండాలని అధికారులను ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ జి. సృజన, జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎన్. కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఇఒ జయప్రకాష్‌నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి తదితరులతోపాటు జివిఎంసి, మార్కెటింగ్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎస్‌కెఎస్ మెగా టౌన్‌షిప్ దౌర్జన్యాలు అరికట్టాలి

## - మాజీ ఎంపీపీపై అక్రమ కేసులు ఉపసంహరించాలి

## - కాకినాడ కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా - గంగానాపల్లి గ్రామస్తుల డిమాండ్




కాకినాడ : కాకినాడ గ్రామీణ మండలం గంగనాపల్లి పరిధి ఎస్‌కెఎస్ మెగా టౌన్‌షిప్ యాజమాన్యం దౌర్జన్యాలను తక్షణమే అరికట్టాలని, కాకినాడ గ్రామీణ మాజీ మండల ఉపాధ్యక్షులు ముమ్మిడి రాజబాబుపై పెట్టిన అక్రమ కేసులను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గంగనాపల్లి, పరిసర గ్రామ ప్రజలు డిమాండ్ చేసారు. ఈ మేరకు గంగనాపల్లి గ్రామం నుండి వేలాదిగా గ్రామస్తులు కాకినాడ కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేసారు. ఈ సందర్భంగా పంచాయితీ పారిశుధ్య కార్మికురాలు శాంత మాట్లాడుతూ కాకినాడ గంగనాపల్లి గ్రామ పరిధిలో నిర్మించిన ఎస్‌కెఎస్ మెగా టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శిలు మాజీ ఎంపీపీపై ముమ్మిడి రాజబాబుపై అసత్య ఆరోపణలు చేస్తూ అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. టౌన్‌షిప్ పంచాయితీ పరిధిలో ఉన్నప్పటికీ తాము పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్నామనీ, తమను కులంపేరుతో విమర్శించి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ దాడులపై తాము రాజుబాబుకు ఫిర్యాదు చేయగా ఇరుపక్షాలకు సర్ధిచెప్పి గొడవలు సద్దుమణిగేలా చర్యలు తీసుకున్నారని, ఇది మనసులో పెట్టుకున్న అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి. రామచంద్రరాజు, కముజు శ్రీనివాస్‌లు ఈ గొడవకు రాజకీయ రంగు పులిమి అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. కేసును ప్రక్కతోవ పట్టిస్తున్న అధ్యక్ష, కార్యదర్శులపై తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ధర్నా అనంతరం టౌన్‌షిప్ అధ్యక్ష, కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ ముమ్మిడి ఐఎన్‌టియుసీ జిల్లా అధ్యక్షులు సబ్బతి ఫణీశ్వరరావులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులపై దాడులకు పాల్పడుతున్న టౌన్‌షిప్ అధ్యక్ష, కార్యదర్శులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో వేలాది మంది మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడలు జీవితాశయం కావాలి



కాకినాడ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర కళాశాలల మహిళ మరియు పురుషుల చెస్ చాంపియన్ షిప్ 2017-18 పోటీలు మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ బృందం ఎంపికలు ఘనంగా ప్రారంభమైనట్లు అంతర కళాశాలల మహిళ మరియు పురుషుల చెస్ కన్వీనర్ మరియు ఆదిత్య డిగ్రీ మరియు పి.జి కళాశాలల అకడమిక్ కో - ఆర్డినేటర్ బి.ఇ.వి.ఎల్ నాయుడు తెలియజేశారు. ఈ పోటీలకు అధ్యక్షత వహించిన ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ డా॥ ఎన్ సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అంతర కళాశాలల చెస్ చాంపియన్ షిప్ పోటీలకు ఆదిత్య డిగ్రీ కళాశాల వేదిక కావడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఆదిత్య విద్యాసంస్థలు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తాయని అన్నారు.విద్యార్థులు గెలుపుకుంటే పాల్గొనడమే గొప్ప అవకాశంగా భావించి క్రీడా స్ఫూర్తితో ఆడి తమ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు తూర్పుగోదావరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై.డి. రామారావు మాట్లాడుతూ విద్యార్థులు చెస్‌లో ఆధ్రప్రదేశ్ నుండి అత్యధిక సంఖ్యలో గ్రాండ్ మాస్టర్లు తయారుకావాలని, క్రీడలలో విద్యార్థులు రాణిస్తే గొప్ప అవకాశాలు ఉన్నాయని,ఉద్యోగము, గౌరవము, ఆర్థిక ఎదుగుదల అన్నీ తోడవుతాయని, కనుక పతకాలు సాధించాలనే సంకల్పం కలిగి ఒక ఉద్యమంగా ముందుకు రావాలని, క్రీడలు జీవితాశయం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చెస్ క్రీడలో ప్రముఖ చాంపియన్స్ గురించి మాట్లాడారు. కన్వీనర్ బి.ఇ.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ వ్యాయామ విద్యను ప్రతి విద్యార్ధి నేర్చుకోవాలని, క్రీడలు మానసిక శారీరక ధృడత్వానికి కారకమౌతాయని అన్నారు.అంతర కళాశాలల మహిళ మరియు పురుషుల చెస్ చాంపియన్ షిప్ పోటీలు తమ కళాశాలలో నిర్వహించడానికి అవకాశం కల్పించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్. ముర్రు ముత్యాలు నాయుడు, స్పోర్ట్స్‌బోర్డు సెక్రటరీ డా॥ ఎ.సత్యనారాయణ , విశ్వవిద్యాలయ క్రీడల అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# దేశ ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- నిష్ణాతులైన వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహణ
- 11 సంవత్సరాలుగా నిరాటంకంగా చండీయాగం
- సమస్త ప్రాణులూ అమ్మ శక్తే
- అవినీతిరాహిత్య పరిపాలనకోరుతూ అతిరుద్రం
- శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



విశాఖ సిటీ : వివిధ రాష్ట్రాలు, దేశాల ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అతిరుద్ర, లక్ష చండీ యాగం నిర్వహించడం జరుగుతోందని షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి పేర్కొన్నారు. ఈ యాగం ఉత్తర పీఠాధిపతి బాలస్వామి ఆధ్వర్యంలో చినముషిడివాడ, విశాఖపట్నం శాఖ శ్రీ శారదాపీఠ ప్రాంగణంలో గత 11 సంవత్సరాలుగా డాక్టర్ సుబ్బరామిరెడ్డి సౌజన్యంతో విశ్వశాంతికి మరియు లోక కల్యాణార్ధమై నిర్వహించడం జరుగుతోందని స్వామీజీ ఉద్బోధించారు. వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన వివిధ నిష్ణాతులైన వేదపండితులచే ఈ యాగాలు చేయబడుతున్నాయన్నారు. ఎంతో పవిత్రంగా అతిరుద్ర, లక్షచండీయాగం నిర్వహించబడుతోందన్నారు. ఈ దేశంలోని ప్రజలు, రెండు రాష్ట్రాల



తెలుగు ప్రజలు సుఖశాంతులతో ఉండాలని డాక్టర్ సుబ్బరామిరెడ్డి గత 10 సంవత్సరాలుగా ఈ యాగం చేయబడుతోందన్నారు. సుదీర్ఘంగా, నిరాటంకంగా ఈ యాగం నిర్వహించబడడమనేది ఒక్క శ్రీ శారదాపీఠానికే ఈ ఘనత దక్కిందన్నారు. గత 10 సంవత్సరాలుగా లక్ష చండీహోమం జరిగినది అంటే ఇప్పటికి 10 లక్షల సార్లు చండీ పారాయణం జరిగింది. ఇలాంటి అత్యద్భుతమైన కార్యక్రమం ప్రజల కోసం, సమాజం కోసం ప్రజలు బాగుండాలని జరుగుతున్న కార్యక్రమంమన్నారు. సమస్త ప్రాణులూ అమ్మయొక్క శక్తి అని చండీసప్తసతి చెబుతోందన్నారు.

అమ్మయొక్క శక్తిచేత గ్రహాల యొక్క అనుకూలత జరిగి ప్రజల యొక్క మానసిక స్థితి, పరిపాలక కర్తల యొక్క అవినీతి రాహిత్య పరిపాలన జరగాలని ఈ అతిరుద్ర లక్ష చండీయాగం ప్రారంభించడం జరిగిందని మహాస్వామి పేర్కొన్నారు. ఈ యాగ కార్యక్రమంలో బాలస్వామి సహా శారదాపీఠ ధర్మాధికారి కామేశ్వర శర్మ, రుత్విక్కులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి అకాడమి ఆఫ్ సైన్సెస్ ఫెలోగా గీతం ప్రొఫెసర్

సాగర్‌నగర్ : సైన్స్ విజ్ఞాన శాస్త్ర అంశాలను రాష్ట్రంలో ప్రోత్సహించడానికి 54 సంవత్సరాల క్రిందట ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ అకాడమి ఆఫ్ సైన్సెస్ విశిష్ట పరిశోధకులకు ఇచ్చే గుర్తింపులో భాగంగా గీతం విశ్వవిద్యాలయం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ కు ఎపి అకాడమి ఆఫ్ సైన్సెస్ ఫెలోగా గుర్తింపును ఇచ్చింది. అనలటికల్ కెమిస్ట్రీలో విశేష అధ్యయనాలు జరిపిన ప్రొఫెసర్ రామకృష్ణ మార్గదర్శకంలో గీతం, ఆంధ్ర, నాగార్జున, జెఎన్‌టియు విశ్వవిద్యాలయాలకు చెందిన 20 మంది పరిశోధకులు పిహెచ్‌డి అవార్డులను పొందారు. 7గురు పరిశోధకులు ఎమ్‌ఫిల్ పూర్తి చేశారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో 130 కి పైగా పరిశోధనా పత్రాలను వెలువరించిన ప్రొఫెసర్ రామకృష్ణ 2004-2007 సంవత్సర కాలంలో యుజిసి పరిశోధనా అవార్డును అలాగే గీతం విశ్వవిద్యాలయం ఉత్తమ పరిశోధక అవార్డును పొందారు. రసాయన శాస్త్రంలో 10 సైంటిఫిక్ జర్నల్స్‌కు సంపాదకుడుగా, పరిశోధనా పత్రాల విశ్లేషకుడుగా వ్యవహరిస్తున్నారు. ప్రొఫెసర్ రామకృష్ణ ఎంపిక పట్ల ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి, విభాగం అధిపతి ప్రొఫెసర్ శరత్‌చంద్రబాబు తదితరులు అభినందనలు తెలిపారు.

# ఆధునిక పదార్ధ విజ్ఞానంపై గీతంలో సదస్సు



సాగర్‌నగర్ : గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ఆధునిక పదార్ధాలు మరియు వవాటి అనువర్తనాలు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును శుక్రవారం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. పదార్ధ విజ్ఞానంపై విశ్వవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలు మానవాళికి మేలు చేయగలవన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి, భౌతిక శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు ప్రసంగించారు.

సదస్సులో దక్షిణ కొరియా అణు ఇంధన పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ డక్ గున్ పార్క్, డాక్టర్ క్యూయాన్ హాకిమ్ లతో పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్రవేత్త జి.ప్రసాద్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర పరిశోధకులు డాక్టర్ ప్రతాప్ కొల్లు, డాక్టర్ వేణురెడ్డి, సొరాక సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ జి.ప్రేమ్‌చంద్ హాజరై ప్రసంగించారు. సదస్సులో ప్రధాన ప్రసంగం చేసిన దక్షిణ కొరియా శాస్త్రవేత్త డక్‌గున్ పార్క్ వెల్లడించిన విషయాలు పరిశోధకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సహజవాయు, శిలాజ ఇంధనం సరఫరాకు ఉపయోగించే పైపులైన్లలో అంతర్గతంగా తుప్పు ఏర్పడి పైపులైన్లలో పగుళ్లు సంభవించటాన్ని నివారించడానికి నూతన పదార్ధ విజ్ఞానాన్ని ఏ విధంగా ఉపయోగిస్తున్నది ఆయన వివరించారు.

సదస్సు కార్యదర్శి డాక్టర్ సిహెచ్.రవికుమార్ రెండు రోజుల పాటు జరిగే సదస్సు వివరాలను వెల్లడించారు. కార్యక్రమానికి ప్రొఫెసర్ జి.స్వామి సంధానకర్తగా వ్యవహరించారు.

# అన్ని కళాశాలలూ నిబంధనలు పాటించాల్సిందే

### మంత్రి గంటా శ్రీనివాసరావు



విజయవాడ: నిబంధనలు పాటించకపోతే శ్రీచైతన్య, నారాయణ కళాశాలలనూ వదిలేది లేదని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఇంటర్ ప్రైవేటు కళాశాలల్లో విద్యార్ధుల ఆత్మహత్యలపై స్పందించిన ఆయన పిల్లల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదన్నారు. అవసరమైతే కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టేందుకూ వెనుకాడబోమని హెచ్చరించారు.

ఈ నెల 16న కాలేజీ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ బోర్డు నిబంధనలను అన్ని కళాశాలలు విధిగా పాటించాల్సిందేనన్నారు. ఇంటర్మీడియట్‌లో ర్యాంకులు కాకుండా గ్రేడులు తీసుకొచ్చే ఆలోచన ఉందని చెప్పారు. ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజీని తొలగించే అంశం పరిశీలనలో ఉందన్నారు. ప్రతిభా అవార్డులకు రాష్ట్రవ్యాప్తంగా 6500 మంది విద్యార్థులు ఎంపికయ్యారని.. వీరికి ఎల్లుండి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేస్తామన్నారు.

# రిలయన్స్ జ్యుయల్స్ దీపావళికి అద్భుత ఆఫర్స్



విశాఖపట్నం : భారతదేశ అగ్రగామి జ్యుయలరీ బ్రాండ్స్‌లో ఒకటైన రిలయన్స్ జ్యుయల్స్ ప్రత్యేక దీపావళి ధమాకా ఆఫర్లను అందిస్తోంది.ఈ సందర్భంగా రిలయన్స్ జ్యుయెల్స్ సీఈఓ సునీల్ నాయక్ ఇందుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. దీపావళి పురస్కరించుకొని రిలయన్స్ జ్యుయల్స్ వినియోగదారులకు విస్తృత శ్రేణిలో సమకాలీన, సాంప్రదాయక డిజైన్లు, అద్భుతమైన ఆఫర్లు ఇస్తోందని వెల్లడించారు. వజ్రాభరణాలపై 100 శాతం, బంగారు ఆభరణాలపై 50 శాతం దాకా మేకింగ్ చార్జీలపై తగ్గిస్తూ ప్రకటించిందన్నారు. సొలిటెయిర్ కలెక్షన్ పై 5 శాతం, ఏకమొత్తం డిస్కౌంట్‌ను అందిస్తోందన్నారు. పేరొందిన ఆక్సిడైజ్డ్ సిల్వర్ లాక్ నెక్లెస్‌లకు సంబంధించి సిల్వర్ జ్యుయలరీపై 25 శాతంతగ్గింపు అందించడం ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకోనుంది. ఇది అక్టోబర్ 22 వరకు వర్తిస్తుందని తెలిపారు.బంగారం, వెండి నాణేల్లో ఇన్వెస్ట్ చేయదల్చిన కస్టమర్ల కోసం 10 గ్రాములు,అంతకుమించి బరువు కలిగిన వాటిపై తయారీ చార్జీలపై 50 శాతం తగ్గింపును అందిస్తోందన్నారు.

ఎస్‌బీఐ కార్డువినియో గదారులు అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 17 వరకు 5 శాతం క్యాష్ బ్యాక్ పొందగలగడం ఆనందదాయకమన్నారు.

రిలయన్స్ వన్‌కార్డ్‌తో బంగారు , వజ్రాభ రణాలు కొనేవారు 2 శాతం పాయింట్లు పొందగలుగుతారన్నారు.అలాగే భాయ్ దూజ్ బహుమతులను కూడా అందిస్తోందన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఈఓ నాయక్ కోరారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్ళు , ఇళ్ళ స్థలాలు



రెడ్డిగూడెం : ప్రజల ముందుకు అనే లక్ష్యంతో తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని పాత నాగులూరు, నాగులూరు గ్రామాల్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెదేపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఇంటింటికీ వివరించారు. అనంతరం మంత్రి ఉమా నాగులూరులో ఎన్టీఆర్-దేవినేని వెంకట రమణ మోడల్ కాలనీకు శంకుస్థాపన చేశారు. మొత్తం 106 ఇళ్ళ పట్టాలకు గాను తొలి విడతగా 53 ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేయించారు. మిగిలిన వాటికి కూడా ప్రతిపాదనలు పంపి ఉన్నాయని త్వరలో అవి కూడా మంజూరవుతాయన్నారు. ఈ సందర్భంగా ఒక ఇంటికి కూడా మంత్రి ఉమా భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆ కాలానికి కావలసిన మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ప్రతిభా అవార్డులకు 39 మంది ఎంపిక

ఒంగోలు : జిల్లాలోని 39 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలకు ఎంపికైనట్టు బీవోఐ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి మనోహర్‌బాబు తెలిపారు. వీరికి ఈ నెల 15న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. వీరిలోని బాలికలు తల్లిదండ్రుల సహాయంలో ఈ నెల 14న సాయంత్రం 3 గంటలకు బందరురోడ్డులోని మాంటిస్సొరి జూనియర్ కళాశాల, బాలురు మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అవార్డులు పొందిన వారిలో ఎం.పూర్ణయ్య (ఇంకొల్లు), ఎ.కుమారి, షేక్ షమీర్, వై.భరద్వాజ్, గోపీశర్మ (మార్కాపురం), షేక్ షర్మిళ(పొదిలి), కె.శివాని, జెస్సీకా కెరీన్‌పులి, కె.శ్రీరాం, షేక్ కరిష్మ, సౌమ్యప్రసన్న, ఎ.గీతాంజలి, పి.లక్ష్మీప్రసన్న, కె.తిరుపతమ్మ(చీరాల), వై.నేహాంజలి, వి.ప్రవీణ, కంచి బాల వెంకట్, వెంకట సుప్రియ, క ృపాకమల్, పి.రుక్మిణి శ్రీవైష?వి, ఎల్.ప్రకాష్, టీఎన్‌ఎల్ సుచరిత(ఒంగోలు), ఎన్.సాయి శరణ్య(అద్దంకి), పఠాన్ సల్మ, పి.మహీన్, కె.గ్లోరీ చార్లెట్(కనిగిరి), పి.యశస్విని, ఎన్.నాగఫణీంద్ర(కందుకూరు), బి.తేజస్వని(గి ద్దలూరు), ఓ.భార్గవి (కందులాపురం), టి.కాత్యాయిని, టి.సుప్రియనాయుడు, టి.హర్షవర్ధన్‌రెడ్డి (మార్కాపురం), పి.వెంకట చంద్రిక(సింగరాయకొండ), ఎం.మహేష్, షేక్ సైదా, శివకృష్ణారెడ్డి, సలీం భవాని(దర్శి), ఏ.సిద్దయ్య(కొమరోలు)లు ఉన్నారు.

# సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్‌కు సీఎం సన్మానం



అమరావతి: కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షా అభియాన్ మొదటి గ్రేడ్ సాధించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. సచివాలయంలో శుక్రవారం విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పథకాల గురించి రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జి. శ్రీనివాస్ సీఎంకు వివరించారు. స్వచ్ఛ విద్యాలయ జాతీయ పురస్కారానికి మన రాష్ట్రం ఎంపిక కావడంపై చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పథకాలు సత్ఫలితాలు సాధిస్తుండడంపై జాతీయ మీడియాలో వచ్చిన వరుస కథనాలను సీఎం నిశితంగా పరిశీలించారు. ఆయా పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాణాల ఆధారంగా కేంద్రం నుంచి మరిన్ని నిధులు వస్తాయని అన్నారు. స్వచ్ఛత గురించి పాఠశాలల్లో అనుసరిస్తున్న విధానాలను ఆయన ప్రశంసించారు. విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పథకాలు, మీడియాలో వచ్చిన కథనాలను పరిశీలించారు. వాటి గురించి సీఎం చంద్రబాబుకు వివరించారు. అనంతరం సీఎం చంద్రబాబు స్వయంగా ఎస్పీడీ జి. శ్రీనివాస్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానం చేశారు.

బాగా పనిచేసే అధికారులకు ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి, సర్వశిక్షా అభియాన్ పీఆర్వో వేంపల్లె షరీఫ్ పాల్గొన్నారు.

# గీతం న్యాయ కళాశాల యువజనోత్సవం



సాగర్‌నగర్ : గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా విద్యార్ధుల ఆధ్వర్యంలో శుక్రవారం యువజనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, న్యాయకళాశాల విద్యార్ధులు ఉత్సాహంగా పాల్గొని వివిధ కళాకృతులను ప్రదర్శించారు. ఈ ఉత్సవాలను గీతం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ వై.సత్యన్నారాయణ అతిధులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో సినీ కళాకారులు పి.నవదీప్, ప్రిన్స్ హాజరై విద్యార్ధులలో ఉత్సాహాన్ని నింపారు. బాలయోగి కళాప్రాంగణంలో జరిగిన ఈ యువజనోత్సవంలో విద్యార్ధులు శాస్త్రీయ నృత్యాలతో పాటు బృందగానాలు, మూకాభినయం, పాశ్చాత్య నృత్యాలతో అలరించారు. పలువురు విద్యార్ధులు రాక్ బాండ్‌తో ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.

ఈ యువజనోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు బహుమతులు అందజేశారు.

# పర్యావరణ దీపావళి

- పటాకులతో వాయు, శబ్ద కాలుష్యం
- పొంచి ఉన్న వ్యాధులు, ప్రమాదాలు
- కాలుష్యం కొనితెచ్చుకుందామా?
- ఆనందాల దీపావళిని జరుపుకుందాం
- స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి
- స్వాతి ప్రమోటర్స్ యండీ రమేష్ రెడ్డి



విశాఖ సిటీ : ఎవరికి వారు సామాజిక బాధ్యతగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తోడ్పాటునందిస్తే అదే పర్యావరణ దీపావళి అని స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి, సంస్థ యండీ రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీపావళిని పర్యావరణ, జల, వాయు కాలుష్య రహితంగా జరుపుకోమనే పురాణేతిహాసాలు పేర్కొన్నాయి గానీ, ఎక్కడా ఏ గ్రంథాలలో కూడా దీపావళి అనగా టపాసులు పేల్చమని కాని, కాలుష్యాన్ని వెదజల్లమని గాని చెప్పలేదని, ఆనందోత్సాహాల మధ్య ప్రశాంత వాతావరణంలో దీపాలు మాత్రమే వెలిగించి పండగ జరుపుకోవడం అర్థమని దీపావళి నిగూడార్థాన్ని వివరించారు. దీపావళి అనగా దీపముల వరుస అని అర్థము కదా! మరి దీపావళి పండగకు పర్యావరణానికి ప్రతికూలాన్ని కలిగించేలా బాణాసంచా కాల్చడం ఏ పురాణంలో పేర్కొన్నారని భావోద్వేగానికి గురై ప్రశ్నించారు. పురాణాల ప్రకారం నరకాసురుడనే రాక్షసుని సంహరించిన మరుసటి రోజున దీపావళిగా జరుపుకుంటామని కృష్ణారెడ్డి పురాణోక్తిని వచించారు. శ్రీరాముడు లంకలో రావణుని సంహరించి సీతమ్మను అయోధ్యకు తోడ్కొని వచ్చినపుడు ప్రజలు ఆనందోత్సాహాలతో దీపావళిని జరుపుకున్నారని వచించారు. వెలుగు దివ్వెల దీపావళిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలే గాని పటాకుల మోతతో కాదు అని సూచించారు. కాలుష్యాన్ని వెదజల్లే పటాకుల మోతకు దూరంగా ఉండడం శ్రేయస్కరమని ప్రజలకు హితవు పలికారు. దీని ద్వారా కాలుష్యంలో చాలా రకాలైన ధ్వనికాలుష్యం, జల కాలుష్యం, వాతావరణ కాలుష్యం కలిగి తద్వారా ప్రజలంతా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం లేకపోలేదని చెప్పారు. దీని ద్వారా సర్వత్రా ఆందోళన కలిగిస్తోందని అన్నారు. పండుగ ముసుగులో కోట్లాది రూపాయలు బాణాసంచాల వ్యాపారం పేరుతో బుగ్గిపాలు జేస్తున్నారే తప్ప దీనివల్ల మానవాళికి ఏవిధమైన ఆనందం కలుగదు సరికదా కాలుష్యాన్ని మరింత పెంచిన వారమౌతామని రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ దీపావళికి దీప లక్ష్మి కిరణాలతో అమావాస్య చీకట్లను పారద్రోలి జగత్తును కాంతి కిరణాలతో నింపుతుందనే భావనతో దీపావళి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అంతేకాక దీపావళి పండగ రోజున నువ్వుల నూనెతో తలంటుకొని సూర్యోదయానికి ముందే అభ్యంగన స్నానమాచరించిన గంగా స్నాన ఫలం లభిస్తుందన్నారు. అంతేకాక వ్యాపారస్తులు సాయంత్రం వేళ లక్ష్మీదేవిని పూజించి రాత్రంతా జాగరముండి వారి వారి స్తోమతను బట్టి బంగారు, వెండి నాణాలతో లక్ష్మీదేవిని ప్రత్యేకించి అలంకరించి పూజించినట్లేతే వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుందని భక్తుల నమ్మకని పేర్కొన్నారు. అలా కాకుండా దీపావళి నాడు క్రాకర్స్ కాల్చడం వలన ధ్వని కాలుష్యం ఏర్పడి బాంబులు, టపాసులు పేలిన శబ్దానికి చిన్నపిల్లలకు, గాని పెద్ద వారికి గాని 125 డెసిబుల్స్ దాటకూడదని, అట్లయిన పక్షంలో చెవుడు, నిద్రసమస్యలు, గుండె సమస్యలు ఒక్కోసారి పూర్తిగా చెవుడు వచ్చే ప్రమాదమూ లేకపోలేదని అన్నారు. ఈ అనర్థం కేవలం మనుషులకే కాకుండా పశు పక్ష్యాదులకు సైతం జరుగుతుందనడంలో సందేహం లేదు. టపాసులు పేల్చే గాలిలో సల్ఫర్ డై ఆక్సైడ్, కార్బన్ మొనాక్సైడ్‌ల తీవ్రత పెరుగుతుందని తెలిపారు. ప్రతి క్యూబిక్ మీటర్ గాలిలో 200 మైక్రో గ్రాములు దాటి కాలుష్య కారకాలైన ధూళి కణాలు అనూహ్యంగా పెరిగి ఫలితంగా శ్వాసకోస వ్యాధులు సైతం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. వీటితోపాటు సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ తదితర మూల కారకాలు మోతాదుని మించి భారీగా పెరగడంతో ముక్కు పుటాలదిరిపోతాయని చెప్పారు. ఇటువంటి ప్రమాదకారకమైన దీపావళిని జరుపుకోవడం ఎంతవరకు సమంజసమో ప్రజలు యావత్తు ఆలోచించి ఆనందోత్సాహల మధ్య పర్యావరణ దీపావళిని జరుపుకోవడం ఎంతైనా శ్రేయోదాయకమని స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి, సంస్థ యండీ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ దీపావళి ప్రత్యేకతను తెలుపుతున్న కరపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### దైనందిక కార్యక్రమాలలో

# క్రీడలూ భాగమే

**విద్యుత్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి కేరమ్స్ టోర్నమెంట్**

**ముగింపు కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ సీఎండీ దొర**



విశాఖ సిటీ : ప్రతీ ఒక్కరూ నడక, శారీరక వ్యాయామం, క్రీడలను తమ దైనందిక కార్యక్రమాలలో తప్పకుండా చేర్చుకోవాలన్నారు. పోటీ క్రీడలలో పాల్గొనటం వలన క్రీడా స్ఫూర్తి అలవరుచుకోవడంతో పాటు ఉద్యోగులలో ఐకమత్యం ఏర్పడి సంస్థ అభ్యున్నతికి ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ టోర్నమెంట్‌ను చక్కగా నిర్వహించిన స్పోర్ట్స్, కౌన్సిల్ అభినందిస్తూ అన్ని రకాల టోర్నమెంట్‌లను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలో 3 రోజులుగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ ఇంటర్ సర్కిల్ కేరమ్స్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై. దొర ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌ను చక్కగా నిర్వహించిన స్పోర్ట్స్, కౌన్సిల్ అభినందిస్తూ అన్ని రకాల టోర్నమెంట్‌లను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు.

ఈ పోటీలలో ఏపీట్రాన్స్‌కో, ఏపీజెన్‌కో, ఏపీఎస్‌పీడీసీఎల్, ఏపీఈపీడీసీఎల్ నుండి 20 జట్లు పాల్గొనగా ప్రథమ స్థానంలో నెల్లూరు, ద్వితీయ స్థానంలో తిరుపతి, తృతీయ స్థానంలో గుంటూరు జట్లు గెలుపొందాయి. వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానంలో ఎం. గోవిందన్ నెల్లూరు, ద్వితీయ స్థానంలో వి. విజయకుమార్ నెల్లూరు, తృతీయ స్థానంలో కె. నాగరాజు తిరుపతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బి. శేషుకుమార్, టివియస్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. రమేష్ ప్రసాద్, సిజిఎం హెచ్ఆర్‌డి పి. నాగేశ్వరరావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్స్ విశాఖపట్నం & స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ టి.వి. సూర్యప్రకాష్, జనరల్ సెక్రటరీ టివిఎస్ఎన్ మూర్తి, స్పోర్ట్స్ ఆఫీసర్ టిడి కుమార వడివేలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టేజి నిర్వహణ, నియమాలను పాటించండి

**పర్యావరణ పరిరక్షణ - నీటి కాలుష్యనివారణకు సెప్టేజీ**

**సెప్టిక్ ట్యాంక్ యజమానులు, సిబ్బంది రిజిస్ట్రేషన్ గావించాలి**

**2018 జనవరి నాటికి శతశాతం సెప్టేజి నిర్వహించాలి**

**సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్**

విశాఖపట్నం: జివియంసి పరిధిలోని 8 జోన్లలో సెప్టేజి నిర్వహణ, నియమాలను పాటించడానికి లైసెన్సు, రిజిస్ట్రేషన్ తప్పనిసరని సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో డబ్ల్యు.యస్.యు.పి, కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ సంయుక్త అధ్వర్యంలో సెప్టిక్ ట్యాంకర్ల యజమానులు, సిబ్బందితో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో శతశాతం సెప్టేజ్ నిర్వహణకు అందరు సెప్టిక్ ట్యాంకర్ల యజమానులు, సిబ్బంది నిబంధనలు అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సెప్టేజ్ నిర్వహించిన సర్వీస్ ప్రొవైడర్లకు 10 వేల నుండి 25 వేల వరకు జరిమాన విధించనున్నట్లు వివరించారు. ట్రాక్ ఆపరేటర్లు, యజమానులు రిజిస్ట్రేషన్ చేయించుకొని లైసెన్స్ పొందాలని కోరారు. లైసెన్సు మంజూరు, రిజిస్ట్రేషన్ విధానం గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా సెప్టిక్ ట్యాంక్ యజమానులు, కార్మికులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీనివాసన్ మాట్లాడుతూ ఇప్పటివరకు చంద్రన్న భీమాలో నమోదు చేసుకొనివారికి పి.యం.- చంద్రన్న భీమా నమోదు చేస్తారని, వివిధ సంక్షేమ కార్యక్రమాలలో అవకాశం కల్పించనున్నట్లు హామినిచ్చారు. 2018 జనవరి నాటికి అందరు శతశాతం సెప్టేజీ నిర్దేశించిన విధంగా నిర్వహించాలని అభిలషించారు.

డబ్ల్యు.యస్.యు.పి ప్రాజెక్టు మేనేజర్ ఉదయ్‌సింగ్ మాట్లాడుతూ ఇప్పటికే శతశాతం బహిరంగ మలమూత్ర విసర్జన సాధ్యమైనట్లు వివరించారు. అంటువ్యాధులు ప్రబలకుండా దోహదపడిందని, శతశాతం సెప్టేజి నిర్వహణ వలన ఆరోగ్య విశాఖ దోహదపడుతుందని వివరించారు.

సెప్టేజి నిర్వాహక అధ్యక్షులు మాట్లాడుతూ రవాణా విషయంలో ట్రాఫిక్ పోలీసుల సమస్యలు, జివియంసి ద్వారా కొంత ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

స్పందిస్తూ సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు పరిష్కారమవుతాయని, అందరు ట్రక్ యజమానులకు సక్రమంగా ఆదాయ మార్గం లభిస్తుందని హామినిచ్చారు.

# కొడుకు అవినీతిపై అమిత్ షా స్పందన



న్యూఢిల్లీ : బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా తన కుమారుడు జయ్ షాను సమర్థించారు. తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని ఆయన లబ్ధి పొందినట్లు వచ్చిన ఆరోపణలను ఖండించారు. జయ్ షా వ్యాపార లావాదేవీల్లో అవినీతి ప్రసక్తే లేదన్నారు. ఏదైనా కంపెనీ టర్నోవరు రూ.1 కోటి అయితే, దాని లాభం రూ.1 కోటి అవదని చెప్పారు. తన కుమారుడి కంపెనీ రూ.80 కోట్ల టర్నోవరు సాధించినప్పటికీ రూ.1.5 కోట్ల నష్టానికి గురైందని చెప్పారు. ఈ స్థాయిలో టర్నోవరును సాధించినప్పటికీ లాభాలు రాలేదన్నారు. అన్ని చెల్లింపులు చెక్కుల ద్వారా మాత్రమే జరిగాయన్నారు. మనీలాండరింగ్ ప్రసక్తే లేదన్నారు. తన కుమారుడి కంపెనీకి లైన్ ఆఫ్ క్రెడిట్ ఇచ్చారని, అది అన్ సెక్యూర్డ్ లోన్ కాదని పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లో ఓ టీవీ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ఈ వివరణ ఇచ్చారు.

# ఇక టెస్టు ఛాంపియన్ షిప్..

## ఐసీసీ గ్రీన్ సిగ్నల్.. ఆడనున్న 9 దేశాలు



వెల్లింగ్టన్: టెస్టులకు మరింత ఆదరణ తీసుకువచ్చేందుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక ముందడుగు వేసింది. టెస్టు ఛాంపియన్‌షిప్‌కి ఐసీసీ ఆమోదం తెలిపింది. దీంతోపాటు వన్డే ఇంటర్నేషనల్ లీగ్‌కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటు 4 రోజుల టెస్టు మ్యాచ్‌ల ప్రయోగాలను ఆయా దేశాలు చేపట్టొచ్చని ఐసీసీ పేర్కొంది.

ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డేవ్ రిచర్డ్‌సన్ అక్లాండ్‌లో మీడియాతో మాట్లాడారు. 2019 వన్డే ప్రపంచకప్ అనంతరం ఈ టెస్టు ఛాంపియన్‌షిప్ ప్రారంభం అవుతుందని ప్రకటించారు. ఫైనల్‌ను 2021లో నిర్వహిస్తామని చెప్పారు. టెస్టు హోదా కలిగిన 12 దేశాల్లో 9 దేశాలు ఈ ఛాంపియన్‌షిప్‌లో ఆడతాయని వివరించారు. రెండేళ్లపాటు జరిగే ఛాంపియన్‌షిప్‌లో 9 దేశాలు మొత్తం ఆరు సిరీస్‌లు ఆడుతాయని పేర్కొన్నారు. మూడు సిరీస్‌లు స్వదేశంలో, మరో మూడింటిని బయటిదేశాల్లో ఆడతాయన్నారు. సిరీస్‌లో కనిష్ఠంగా రెండు మ్యాచ్‌లు.. గరిష్ఠంగా ఐదు మ్యాచ్‌లు ఉంటాయని పేర్కొన్నారు. టాప్‌లో నిలిచిన రెండు దేశాలు ఏప్రిల్ 2021లో జరిగే టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో తలపడతాయన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ గురించి కసరత్తు చేయాల్సి ఉందని తెలిపారు. టెస్టు హోదా కలిగిన 12 దేశాల్లో.. జింబాబ్వే, అఫ్గానిస్థాన్, ఐర్లాండ్‌లను ఆరంభంలో మినహాయించినట్లు రిచర్డ్ తెలిపారు. 2021 నుంచి 13 జట్ల వన్డే ఇంటర్నేషనల్ లీగ్‌ను కూడా ప్రవేశపెడతామని చెప్పారు.

### ఫిఫా-17 ఓటమిపై

# కోచ్ విశ్లేషణ



దిల్లీ: స్వదేశంలో జరుగుతున్న ఫిఫా అండర్-17 ప్రపంచకప్‌లో భారత ప్రస్థానం ముగిసింది. పసికూనగా బరిలోకి దిగిన టీమిండియా ఆశించిన దానికన్నా మెరుగ్గానే ఆడింది. ప్రపంచ స్థాయి జట్లతో మరీ ఘోర పరాజయాలు కాకుండా గౌరవప్రదమైన పోరాటంతో ఆకట్టుకుంది. ఘనా చేతిలో 4-0తో ఓటమి తర్వాత భారత కోచ్ లూయిస్ నోర్టాన్ డి మాటోస్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఆమ్లెట్లు, బ్యాంకు దోపిడీ వంటి పదాలతో ఆటను విశ్లేషిస్తూ నిజాయతీగా, నిక్కచ్చిగా మాట్లాడటం విశేషం.

**ఈ అనుభవం గొప్పది**

గత వారం రోజుల్లో భారత ఫుట్‌బాల్ అనుభవం గురించి లూయిస్ ఎలాంటి కపటం లేకుండా నిర్మొహమాటంగా చెప్పేశారు. ఈ అనుభవం ఐ-లీగ్ కన్నా గొప్పది. ఇండియన్ సూపర్ లీగ్ జట్లు స్పెయిన్‌లో నాలుగో డివిజన్ జట్లతో ఓడిపోతున్నాయి అని పేర్కొన్నారు. జరిగిన మ్యాచ్‌లో ఘనా, భారత్ మధ్య తేడాను విస్పష్టంగా చెప్పారు. మ్యాచ్ ముగిసిన వెంటనే ఘనా ఇంకా ఎనిమిది మ్యాచ్‌లు ఆడగలదు. మనం మరో గేమ్ ఆడలేం. ఇదే ఆట మాల్దీవులు, నేపాల్, భూటాన్‌తో ఆడుంటే మ్యాచ్ మరోలా ఉండేది అని అన్నారు. ఘనా ఆటగాళ్ల ఫిట్‌నెస్ అమోఘం.

అందరూ దుర్భేద్యంగా ఉన్నారు. వెడల్పాటి ఛాతి, పర్ఫెక్ట్ యాబ్స్‌తో బలంగా ఉన్నారు. అలసటే ఎరగనట్టు కనిపించారు. భారత కుర్రాళ్లు ద్వితీయార్థంలో బాగా అలసిపోయారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com